


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 23 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 186 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## మత్తు వదలని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు!

కాలేజీ దశనుంచే డ్రగ్స్‌తో దోస్తీ

ఇటీవల పట్టుబడిన వారిలో టెకీలు, ఇంజినీరింగ్ విద్యార్థులే అధికం

మత్తుకు బానిసలై పెడ్లర్లుగా మారుతున్న వైనం

పబ్బుల్లోనూ జోరుగా అమ్మకాలు



## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో

# సమస్యలన్నీ పరిష్కరిస్తా


### ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్‌పై వెనక్కి వెళ్లలేం

### బాధితులకు నష్టపరిహారం పెంచే యత్నం చేస్తా

### సీపీఎం ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**

రీజినల్ రింగు రోడ్డు అలైన్‌మెంట్ మార్పుపై నిర్ణయం జరిగిపోయిందని, వెనక్కి వెళ్లడం కష్టమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ భూ సేకరణను ముందుగా నిర్ణయించిన అలైన్‌మెంట్ ప్రకారమే చేపట్టాలంటూ సీపీఎం ప్రతినిధులు బీవీ రాఘవులు, ఎస్ వీరయ్య, సీతారాములు, జూలకంటి రంగారెడ్డి తనను సచివాలయంలో కలిసిన సందర్భంగా రేవంత్ తన నిర్ణయాన్ని వెల్లడించారు. అయితే బాధితులకు నష్టపరిహారం పెంచే ప్రయత్నం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. సిరిసిల్లలో పవర్‌లూమ్‌ల కరెంటు ఛార్జీలను ప్రభుత్వం యూనిట్‌కు రూ. 2 నుంచి రూ. 8. 30కు పెంచడంతో 30 వేల మంది పవర్‌లూమ్ కార్మికులు ఆందోళనలో ఉన్నారని సీఎంకు సీపీఎం ప్రతినిధి బృందం వివరించింది. గతంలో ఉన్న విధంగా యూనిట్‌కు రూ. 2 చొప్పున వసూలు చేసి కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సమస్యను పరిష్కరిస్తానని, పవర్‌లూమ్ పరిశ్రమను నాలుగో కేటగిరీ కిందకు తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించాలని కూడా సీపీఎం ప్రతినిధులు ముఖ్యమంత్రిని కోరారు. కాగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలంటూ సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.






## ఆదివాసుల అభివృద్ధికి మా ప్రభుత్వం

# కట్టుబడి ఉంది

### పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

### వినతి పత్రాలు సేకరించి అధికారులకు ఆదేశాలు

### అదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి. దనసరి సీతక్క

**ఆదిలాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది అభిమానించే మంత్రి దనసరి అనసూయ అలియాస్ సీతక్క ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఉట్నూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోషక ఆహారాలే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుంది అంటూ సీతక్క వెల్లడించారు. అక్కడనుండి కేబి కాంప్లెక్స్ లో ఆదివాసి యువతతో సీతక్క ప్రత్యేక భేటీ అయ్యారు ప్రతి ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానంటూ హామీ ఇచ్చారు. ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి ఒక్కటి అడిగి తెలుసుకున్నారు. భారీగా హాజరైన స్థానిక ప్రజలు సీతక్కను చూడగానే వినతి పత్రాలు అందజేశారు. మా కష్టాలు తీర్చండి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన సీతక్క వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రతి ఒక్కరి సమస్య వెంటనే పరిష్కారం చేయాలి అంటూ అధికారులకు వివరించారు. దాంతో వినతి పత్రాలు అందించిన ప్రతి ఒక్కరూ సీతక్క స్పందన చూసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## శాంతియుతంగా సమస్యల పరిష్కారం

### మా కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు

### అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం

### భద్రత, సాంకేతికత, వాతావరణ మార్పులు..

### అమెరికా పర్యటనలో ప్రధాని మోదీ

వాషింగ్టన్, సెప్టెంబరు 22: "క్వాడ్ కూటమి ఏ దేశానికీ వ్యతిరేకం కాదు. అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తాం. భద్రత, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, వాతావరణ మార్పులు, సామర్థ్య నిర్మాణమే మా లక్ష్యం. సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే క్వాడ్ అభిమతం. మేం(క్వాడ్ కూటమి) నిలబడతాం.. బలపడతాం" అని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్వస్థలమైన విల్మింగ్టన్‌లో ఆదివారం జరిగిన క్వాడ్ దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో ఆయన మాట్లాడారు.



## విహారయాత్రలో ఘోర విషాదం

### జలతరంగని వాటర్ ఫాల్స్‌లో ఐదుగురు గల్లంతు

### ఏలూరు మెడికల్ కాలేజీ విద్యార్థులు అంటూ సమాచారం

### వర్షం కురుస్తుండడంతో గాలింపు చర్యలు శూన్యం

సీతారామరాజు జిల్లా (అక్షరం న్యూస్)

ప్రస్తుత సమాజంలో పూర్వ చరిత్ర నుండి జలపాతలతో మానవ సమాజానికి ప్రత్యేకమైన అనుబంధం ఉంటుంది. వాటిని చూడడానికి ప్రయత్నించడానికి కొంతమంది వెళ్తే అన్వేషించడం మరియు వాటికి పేర్లు పెట్టడం వారు నదుల వెంట అన్వేషించడం జరుగుతుంది. మరికొంతమంది ప్రకృతి అందాలు చూసి తిలకించేందుకు యువత జలపాతాలను సందర్శిస్తారు కానీ అనుకోకుండా ప్రమాదం జరిగితే ఊహించని విధంగా ప్రాణాలు కోల్పోతారు వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడు మల్లి లో ఆదివారం సాయంత్రం విషాదం చోటు చేసుకుంది ప్రకృతి అందాలు తిలకించేందుకు వచ్చిన ఏలూరు మెడికల్ కళాశాల చెందిన వైద్య విద్యార్థులు విహారయాత్ర కోసం వచ్చి జలతరంగని జలపాతం వద్ద ఐదుగురు



## పర్యాటక ప్రాంతాల అభివృద్ధి: మంత్రి జూపల్లి

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**


తెలంగాణకు దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ-హైదరాబాద్ బైక్‌రైడర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బేగంపేట ప్లాజాలో 'రైడ్‌టు నిర్వాణ-బుద్ధవనం' బైక్ ర్యాలీని మంత్రి జూపల్లి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్‌లో బౌద్ధ వారసత్వాన్ని నేటి తరానికి పరిచయం చేయడానికి అన్ని హంగులతో బుద్ధవనం ప్రాజెక్టును ప్రభుత్వం నిర్మించిందని చెప్పారు. అనంతరం టూరిజం ప్లాజా నుంచి తార్నాక వరకు మంత్రి జూపల్లి బైక్ నడిపి బైకర్స్‌లో ఉత్సాహాన్ని నింపారు.



## ప్రైవేటు బస్సులో మహిళపై

# అత్యాచారం

### ప్రయాణికురాలిపై బస్సు హెల్పర్ అఘాయిత్యం



## సీఎం రేవంత్ అధ్యక్షతన

# సీఎల్పీ భేటీ.. !



# శాంతియుతంగా సమస్యల పరిష్కారం

నాలుగేళ్లక్రితం ఇండో–పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, భద్రత వంటి అంశాలతో అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్ కలిసి క్వాడ్ కూటమిగా ఏర్పడ్డ విషయం తెలిసిందే..! ఈ కూటమి ఏర్పడి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన సదస్సులో మోదీ, బైడెన్‌తోపాటు.. ఆస్ట్రేలియా ప్రధాని అల్బనెస్, జపాన్ ప్రధాని కిషిదా పాల్గొన్నారు.

క్వాడ్‌కు వ్యతిరేకంగా చైనా వ్యాఖ్యలు చేస్తున్న నేపథ్యంలో.. మోదీ ఆ దేశం పేరును ప్రస్తావించకుండా తాము అన్ని దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవిస్తామని, ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. తమ సందేశం ఒక్కటేనని, బలంగా నిలబడి, సభ్యదేశాల సహకారానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. "ప్రపంచంలో ఉద్రిక్తతలు, సంఘర్షణలు చోటుచేసుకుంటున్న సమయంలో క్వాడ్ కూటమి ఏర్పాటైంది. మానవాళి శ్రేయస్సుకు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కంకణబద్ధమైంది. క్వాడ్ సదస్సులో ఫలవంతమైన చర్చలు జరిగాయి.
ప్రపంచానికి మేలు జరిగేలా ఇంకా సమర్థంగా పనిచేయాలని నిర్ణయించాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇండో–పసిఫిక్ రీజియన్‌లో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి సహకరించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. అంతకు ముందు ఆయన 'క్వాడ్ క్యాన్సర్ మూన్‌షాట్ ఈవెంట్'లో మాట్లాడుతూ.. ఇండో–పసిఫిక్ రీజియన్ దేశాల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు, గుర్తింపు, చికిత్సకు భారత్ తరఫున రూ.62.61 కోట్ల(7.5 మిలియన్ డాలర్లు)ను అందజేస్తామని ప్రకటిస్తూ.. తమ లక్ష్యం 'ఒక భూగోళం.. ఒక ఆరోగ్యం' అంటూ నినదించారు. ఈ రీజియన్‌లోని దేశాలకు 4 కోట్ల డోసుల క్యాన్సర్ టీకాలను అందజేస్తామన్నారు.

### క్వాడ్ దేశాధినేతల సంయుక్త ప్రకటన

ఈ సదస్సులో క్వాడ్ దేశాధినేతలు ఈశాన్య, దక్షిణాసియా, పసిఫిక్ దీవుల్లో పరస్పర సహరాన్ని అందిపుచ్చుకోవాలని నిర్ణయించారు. మారిటైమ్ ఇనిషియేటివ్ ఫర్ ట్రైనింగ్ ఇన్ ఇండో–పసిఫిక్(మైత్రి)ని క్వాడ్ దేశాధినేతలు సంయుక్తంగా ప్రకటించారు. ఇకపై ఇండో–పసిఫిక్ ప్రాంతంలోని సముద్ర జలాల్లో భద్రత, అంతర్జాతీయ చట్టాల అమలు, చట్టవ్యతిరేక చర్యల నిర్మూలనకు చర్యలు తీసుకుంటారు. ఇందుకోసం భారత్, అమెరికా, జపాన్ కోస్ట్‌గార్డులు, ఆస్ట్రేలియా సరిహద్దు దళం సంయుక్తంగా పనిచేస్తాయి.

2025లో మైత్రి శిక్షణ కార్యక్రమాలను భారత్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. సముద్రాల్లో క్వాడ్ పోర్టులను ఏర్పాటు చేసి, పరస్పరం సహకరించుకోవాలని నలుగురు నేతలు సంకల్పించారు. దీనిపై ముంబైలో 'క్వాడ్ ప్రాంతీయ పోర్టులు–రవాణా సదస్సు'ను నిర్వహించాలని నిర్ణయించారు. క్వాడ్ ఇండో–పసిఫిక్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని నిర్ణయించారు. ఇండో–పసిఫిక్ ప్రాంత నిపుణులకు ఇస్తున్న ఫెలోషిపల సంఖ్యను 2,200కు పెంచాలని క్వాడ్ దేశాధినేతలు నిర్ణయించారు. ఇండో–పసిఫిక్ రీజియన్‌లో సెమీకండక్టర్ల సప్లయ్ చైన్ ఏర్పాటు తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.

### 'విల్మింగ్టన్ డిక్లరేషన్'లో పాక్‌పై నిప్పులు

క్వాడ్ దేశాధినేతలు 'విల్మింగ్టన్ డిక్లరేషన్' పేరిట సీమాంతర ఉగ్రవాదాన్ని ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా పరోక్షంగా పాకిస్థాన్ చర్యలపై నిప్పులు కురిపించారు. 26/11 ముంబై ఉగ్రదాడులు, పఠాన్‌కోట్ దాడి గురించి ప్రస్తావించారు. అదే సమయంలో చైనా, ఉత్తరకొరియాల తీరును కూడా పరోక్షంగా ఎండగట్టారు. రష్యాకు ఉత్తర కొరియా ఆయుధ సంపత్తిని అందజేస్తున్న విషయాన్ని ఆయా దేశాల పేర్లను ప్రస్తావించకుండా విమర్శించారు.

### వచ్చే ఏడాది భారత్‌లో..

క్వాడ్ దేశాధినేతల తదుపరి సదస్సు వచ్చే ఏడాది భారత్‌లో జరగనుంది. నాలుగేళ్ల క్రితం ఈ సంస్థ ఆవిర్భవించగా.. అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌లలో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించారు. నిజానికి ఈ సంవత్సరం భారత్ వంతు కాగా.. తన పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో తన స్వస్థలంలో సమ్మిట్‌కు అనుమతించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్ విజ్ఞప్తి చేశారు. దాంతో.. వచ్చే ఏడాది సదస్సును భారత్‌లో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

### మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం

విల్మింగ్టన్‌లో శనివారం బైడెన్–మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన విషయం తెలిసిందే..! ఈ చర్చల్లో భాగంగా మోదీపై బైడెన్ పొగడ్తల వర్షం కురిపించినట్లు విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఉక్రెయిన్‌లో మోదీ పర్యటన.. శాంతికోసం ఆయన చేస్తున్న కృషిని అభినందించినట్లు వివరించారు. కొవిడ్ సమయంలో 'టీకా మైత్రి' మొదలు.. ఇటీవలి జీ20 సమ్మిట్ వరకు ప్రపంచ క్షేమం కోసం భారత్ చేస్తున్న కృషిని కొనియాడినట్లు పేర్కొన్నారు. ఇరువురు నేతల భేటీలో.. సెమీకండక్టర్లు మొదలు.. అంతరిక్షం దాకా పలు అంశాలపై చర్చలు జరిగినట్లు తెలిపారు. భారత్–అమెరికా మధ్య కీలకమైన రక్షణ, క్లీన్ ఎనర్జీ, గ్లోబల్ హెల్త్‌పై ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించారు. ఐక్య రాజ్య సమితి(ఐరాస)లో భారత్ శాశ్వత సభ్యత్వానికి కృషిచేస్తానని బైడెన్ పేర్కొన్నట్లు వివరించారు.

# మత్తు వదలని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు!

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**
'సరిపోదా శనివారం' అంటే.. హ్యాంగ్‌ఓవర్ దిగడానికి సోమవారం కూడా సెలవు కావాలనే సాఫ్ట్‌వేర్ మత్తుబాబులు పెరిగిపోతున్నారు. సోమవారం రాగానే వచ్చే వీకెండ్‌ను ఎక్కడ, ఎలా ఎంజాయ్ చేయాలో పక్కాగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఆ పార్టీకి కావల్సిన గంజాయి, హెరాయిన్, కొకైన్ లాంటి డ్రగ్స్‌ను డార్క్‌వెబ్ నుంచి ఆర్డర్ చేసుకుంటున్నారు. ఆపై మత్తులో జోగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇలా ఖమ్మానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇటీవల డార్క్‌వెబ్ ద్వారా డ్రగ్స్ కొనుగోలు చేసి పట్టుబడ్డాడు. ఇటీవల ఇలా పట్టుబడినవారిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రైవేట్ ఉద్యోగులు, ఇంజినీరింగ్ విద్యార్థులే ఎక్కువగా కనిపిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు డార్క్‌సైట్‌లో తెలంగాణవారికి 'నో సెల్లింగ్' బోర్డులు పెట్టగా.. ఇప్పుడు అదే డార్క్‌సైట్‌లో 'స్టాక్ అవైలబుల్ ఫర్ ఆల్' అనే బోర్డులు దర్శనమిస్తున్నాయి.

### ఇంజినీరింగ్ దశ నుంచే

ఈ ఏడాది తొలి 3 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 500కుపైగా ఎన్డీపీఎస్ కేసుల్లో 981 మంది పట్టుబడ్డారు. వీరిలో దాదాపు 70% మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఇంజినీరింగ్ విద్యార్థులే ఉన్నట్టు టీజీన్యాబ్ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు టీజీన్యాబ్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ సాఫ్ట్‌వేర్ టెకీలు, ఇంజినీరింగ్ విద్యార్థులే ఎక్కువగా పట్టుబడటం ఆందోళన కలిగిస్తున్నది. వారిలో కొందరు ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడే తమకు గంజాయి మత్తు అలవాటు అయినట్టు చెప్తున్నారు. ఇటీవల ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజ్‌లో గంజాయి సేవిస్తూ పదుల సంఖ్యలో ఇంజినీరింగ్ విద్యార్థులు పట్టుబడ్డారు. వారిని 'నమస్తే తెలంగాణ' ప్రశ్నించగా.. తమ కళాశాలలోని ఉత్తరాది విద్యార్థులు గంజాయి అలవాటు చేశారని, ఆ తర్వాత తాము ధూల్‌పేటకు వెళ్లి గంజాయి తెచ్చుకున్నామని తెలిపారు.

### పెడ్లర్లుగా మారుతున్న టెకీలు

ఒకసారి మత్తుకు బానిసైన తర్వాత తమకు ఏం చేయాలో అర్థం కావడం లేదని, ప్రతిసారి ఇంట్లో డబ్బులు అడగలేక గంజాయి, సింథటిక్ డ్రగ్స్ అమ్మేవారితో స్నేహం పెంచుకుని వాటిని ఇతరులకు విక్రయిస్తున్నామని కొందరు విద్యార్థులు, టెకీలు చెప్తున్నారు. మరోవైపు పబ్స్‌లోనూ డ్రగ్స్ అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. వీటికి చెక్‌పెడితే తమ పబ్బులకు ఎవరూ రారని భావించి యజమానులు చూసీ చూడనట్టు వదిలేస్తున్నారు. దీంతో డ్రగ్స్ కట్టడి మరింత కష్టతరంగా మారిందని టీజీన్యాబ్ అధికారులు చెప్తున్నారు.

# ముంపునకు చెక్



## రూ.178 కోట్లతో ఎస్ఎన్‌డీపీ నాలా పనులు

బడంగ్‌పేట, సెప్టెంబర్22: బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక విజన్‌తో పనిచేసి ఎంతటి విపత్తునైనా ఎదుర్కోవచ్చునని ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు ద్వారా నిజం చేసింది. గడిచిన కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు తుక్కుగూడ, జల్‌పల్లి మున్సిపాలిటీలో ఎక్కడ కూడా వరద ముప్పు లేకుండా పోయింది. గతంలో చిన్న పాటి వర్షానికి లోతట్టు కాలనీలన్ని జలమయంగా మారేవి. సహాయం చేయడానికి ఎవరు వస్తారని ఎదిరుచూసే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఎస్ఎన్‌డీపీ ప్రాజెక్టు కింద మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్‌పేట, మీర్‌పేట, జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీలలో రూ. 178,45 కోట్లు కేటాయించారు. దాదాపుగా 13,110 మీటర్ల మేరకు ఎస్ఎన్‌డీపీ నాలాలను ఏర్పాటు చేయడంతో ముంపు కష్టాలకు శాశ్వతంగా పరిష్కారం లభించింది. మహేశ్వరంలో ముంపు సమస్య ఉండకూడదన్న ఉద్దేశంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోయారు. సమస్యను గుర్తించిన కేసీఆర్, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నిధులు కేటాయించారు. ఎస్ఎన్‌డీపీ నిధులతో వరద కాల్వలను ఏర్పాటు చేయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చివరి దశకు వచ్చిన పనులను కొన్ని చోట్ల నిలిపి వేశారు. ఎస్ఎన్‌డీపీ రెండో దశ పనులను చేయడానికి నిధులు నిలిపివేయడంతో కొన్ని చోట్ల పనులు ఆగిపోగా మరి కొన్ని చోట్ల పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎన్‌డీపీ ఫేస్ –2 కు నిధులు కేటాయిస్తే భవిష్యత్‌లో కూడా వరద ముంపు ఉండదు.

### వర్షం వస్తుందంటేనే వణుకు పుట్టేది..

నాడు వర్షం వస్తుందంటేనే లోతట్టు ప్రాంతాల ప్రజలకు వణుకు పుటేది. కాలనీలన్ని జలదిగ్బంధంలో ఉండేవి. ఇండ్లలో ఉన్న నిత్యావసర సరుకులతో పాటు సర్వం కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేవారు. వర్షం కాలం వచ్చిందంటే ఏ క్షణాన ప్రమాదం వస్తుందోనని భయ భ్రాంతులకు గురి రయ్యేవారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి బాలాజీనగర్, నవయుగ కాలనీ, లక్ష్మీనగర్, మధురానగర్, జయశంకర్ కాలనీ, శివనారాయణ పురం తదితర, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మిథిలానగర్, సత్యసాయి నగర్, కమలానగర్, ఎంఎల్ఆర్ కాలనీ, ఎస్ఎల్‌నెస్ కాలనీ, శ్రీధర్ కాలనీలు, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్యూబా కాలనీ, షాహిన్ నగర్, తదితర కాలనీలో జలమయంలో ఉండేవి.

### బీఆర్ఎస్ హయాంలో ఎస్ఎన్‌డీపీ నిధులు..

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎన్‌డీపీ నిధుల ద్వారా వరద కాల్వలను ఏర్పాటు చేశారు. నాలాల పనులు పూర్తి చేసిన తర్వాత వరద ముంపు తప్పింది. వారం రోజులుగా భారీ వర్షాలు కురిసినా వరద నీరు సాఫీగా పోతుంది. ముంపు సమస్య తీరడంతో కాలనీల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వరద నీరు కాలనీల్లోకి రాకపోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తి చేయడం కారణంగానే వరద రాలేదని కాలనీ వాసులు అంటున్నారు. మిగిలిన ఎస్ఎన్‌డీపీ పనులను పూర్తి చేయించాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

### ముంపు సమస్య ఉండొద్దనేది నాకల

నియోజక వర్గంలో ముంపు సమస్య ఉండకూడదనేది నా కల. వర్షం వస్తుందంటే భయపడేది. ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, గత మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకుపోయా. మీర్‌పేట, జల్‌పల్లి, బడంగ్‌పేట వరద పరిస్థితిని గమనించిన కేసీఆర్ చలించి పోయారు. ఎస్ఎన్‌డీపీ ద్వారా నిధులు కేటాయించారు. రూ.178 కోట్లతో పనులు చేపట్టాం. పనులు చివరి దశకు వచ్చాయి. కొన్ని చోట్ల పెండింగ్‌లో ఉన్నాయి. అవి పూర్తి చేస్తే మీర్‌పేట, బడంగ్‌పేటకు ముంపు సమస్య ఉండదు. కేసీఆర్, కేటీఆర్‌కు ధన్యవాదాలు.




# విహారయాత్రలో ఘోర విషాదం

వైద్య విద్యార్థులు గల్లంతు అయ్యారు. సాయంత్రం సమయానికి వర్షం రావడంతో ఒక్కసారిగా వాగు ఉగ్రరూపం దాల్చింది దాంతో విద్యార్థులు గల్లంతు అయ్యారు గల్లంతైన ఐదుగురిలో నలుగురు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నట్లు సమాచారం అందులో ఒక అమ్మాయిని స్థానికులు రక్షించినట్లు ఆమెని హాస్పిటల్ కి తరలించినట్లు తెలుస్తుంది. అయితే సమాచారం అందుకున్న పోలీసులు స్థానికుల సాయంతో వైద్య విద్యార్థుల కోసం సహాయక చర్యలు చేపట్టారు కాగా ఘటనా స్థలంలో వర్షం కురుస్తుండడంతో గారింపు చర్యలు ఆటంకం ఏర్పడింది అంటూ అధికారులు తెలియజేస్తున్నారు ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అంటూ పోలీసులు తెలుపుతున్నారు.

# ప్రైవేటు బస్సులో మహిళపై అత్యాచారం

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**
ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ప్రయాణికురాలిపై లైంగిక దాడికి పాల్పడిన ఆ బస్సు హెల్పర్‌ను కూకట్‌పల్లి పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. చౌటుప్పల్ పీఎస్ నుంచి 'జీరో ఎఫ్ఐఆర్' రావడంతో దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు ఈ కేసు వివరాలు తెలిపారు. ఏపీకి చెందిన ఓ మహిళ(28) హైదరాబాద్‌లోని ఒకరింట్లో కేర్ టేకర్‌గా పనిచేస్తోంది.

సొంతూరు వెళ్లేందుకు ఈ నెల 18న రాత్రి 10.40 గంటలకు కూకట్‌పల్లి వై జంక్షన్‌లో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఎక్కింది. ఆమె అప్పర్ బెర్త్ బుక్ చేసుకోగా.. ఆమెపై కన్నేసిన బస్సు హెల్పర్ మాయమాటలు చెప్పి వెనకాల లోయర్ బెర్త్ ఖాళీగా ఉందని అక్కడ నిద్రపోయేలా చేశాడు. ఆ తర్వాత వాటర్ బాటిల్ ఇచ్చేందుకు వెళ్లి ఆమెతో మాటలు కలిపాడు. కొద్దిసేపటి తర్వాత ఆమె నోరు నొక్కి, కర్టన్లు మూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెబితే పోయేది నీ పరువేనంటూ ఆమెను భయపెట్టాడు. దాంతో ఆమె మౌనంగా ఉండిపోయింది. తర్వాత మరోసారి ఆమెపై లైంగిక దాడి చేశాడు. మరుసటి రోజు ఆమె ఇంటికెళ్లిన తర్వాత జరిగిన విషయాన్ని తన యజమానికి చెప్పింది. దాంతో వెంటనే ఆమెను హైదరాబాద్‌కు పిలిపించాడు. బస్సు బయలుదేరిన సుమారు 2 గంటల తర్వాత ఘటన జరగడంతో అది చౌటుప్పల్ పరిధి కావచ్చని భావించి.. అక్కడి పీఎస్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన చౌటుప్పల్ పోలీసులు కేసును కూకట్‌పల్లి పీఎస్‌కు బదిలీ చేశారు.

# సీఎం రేవంత్ అధ్యక్షతన సీఎల్పీ భేటీ.. !

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం (సీఎల్పీ) సమావేశం జరిగింది. నూతన పీసీసీ అధ్యక్షుడిని నియమించినప్పుడు సీఎల్పీ సమావేశం నిర్వహించడం ఆనవాయితీ% కాగా, మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించనున్నారు.రాష్ట్ర రాజకీయాలు, బీసీ జనాభా లెక్కలు, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, దానా నాగేందర్, ప్రకాశ్‌గౌడ్, కడియం శ్రీహరి తదితరులు ఉన్నారు.

# 1.93 లక్షల చెట్లే తొలగింపు

### దామగుండం అడవుల్లో తొలగించే సంఖ్య ఇదే
### 12 లక్షల చెట్ల తొలగింపు అంటూ అసత్య ప్రచారం
### రాడార్ ఏర్పాటుతో కోల్పోయే చెట్లను పునరుద్ధరిస్తాం
### తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధానాధికారి డోబ్రియాల్

**హైదరాబాద్, సెప్టెంబరు 22 (అక్షరం న్యూస్):**
వికారాబాద్ జిల్లా దామగుండం అడవుల్లో తూర్పు నౌకాదళ రాడార్ స్టేషన్‌ను నెలకొల్పేందుకు 12 లక్షల చెట్లను తొలిగించనున్నారని వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలంగాణ అటవీ సంరక్షణ ప్రధానాధికారి రాకేశ్ మోహన్ డోబ్రియాల్ తెలిపారు. ఫారెస్ట్ అడ్వైజరీ అథారిటీ 1,93,562 చెట్లను మాత్రమే రాడార్ స్టేషన్ నిర్మాణం కోసం తొలిగిస్తున్నదని తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.

రాడార్ ఏర్పాటుకోసం 12 లక్షల చెట్లను తొలిగించనున్నారని వస్తున్న వార్తలు నిరాధారమైనవనీ, అసంబద్ధమైవని చెప్పారు. రాడార్ ప్రాజెక్టు నిర్మాణ కోసం కేటాయించిన మొత్తం అటవీ భూముల్లో 48 శాతం విస్తీర్ణం మాత్రమే రాడార్ స్టేషన్ నిర్మాణానికి ఉపయోగిస్తారని, మిగతా 52 శాతం విస్తీర్ణంలోని అటవీ సంపదకు ఎలాంటి హానీ జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఏర్పాటుతో కోల్పోనున్న 1,93,562 చెట్లకు బదులుగా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల అడవుల్లోని 2,348 హెక్టార్లలో విస్తరించి ఉన్న 17,55,070 చెట్లను అటవీశాఖ పునరుద్ధరించనున్నదని డోబ్రియాల్ తెలిపారు.
ఈ ప్రాంతంలో 500 ఏండ్లుగా కొలువై ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా తరలిస్తున్నారనే వాదననూ డోబ్రియాల్ ఖండించారు. ఈ ప్రాంతంలో 32 ఎకరాల 10 గుంటల్లో విస్తరించిన ఈ ఆలయంతోపాటు, అనుబంధంగా ఉన్న కొలను అలాగే కొనసాగుతాయని, ఆలయాన్ని సందర్శించే భక్తులకు నేవీ అధికారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని స్పష్టం చేశారు.



# తెలంగాణ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుంది

## రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి
## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఆలేరు సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆదివారం ఆలేరు లోని ఏఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా రోడ్లు,భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఈ కార్యక్రమంలో పాల్గొనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ,ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు రైతు ఖాతాలో 7650 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.రెండు లక్షల వరకు ఉన్న రైతు రుణాలను కూడా మాఫీ చేయడం జరిగిందని అన్నారు. ప్రధానంగా నల్లగొండ జిల్లా లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని అన్నారు. జిల్లాలో వివిధ శంకుస్థాపన కార్యక్రమాలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రితో కలిసి వస్తానని తెలిపారు.ఇక్కడికి వచ్చిన రైతు సోదరీ సోదరీమణులకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.త్వరలో వ్యవసాయ మార్కెట్ కు వ్యవసాయ గిడ్డంగులను మంజూరీ చేయిస్తానని తెలిపారు.తెలంగాణ వస్తే త్రాగునీరు,సాగునీరు,ఉద్యోగ అవకాశాలు వస్తాయని, భావించామని అందుకు అనుగుణంగా మా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.చైర్మన్లు, వైస్ చైర్మన్ లు,డైరెక్టర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ పదవిని బాధ్యతగా చూసుకోవాలని,బాధ్యతగా భావించినప్పుడే ప్రజలకు సేవ చేయగలుగుతారని మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. మార్కెట్ అభివృద్ధికి రైతు శ్రేయస్సుకు పాటుపడాలని మంత్రి కోరారు.అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు.ప్రతి ఒక్క



ఊరిలో ఉన్న సమస్యల గురించి నాకు తెలుసునని అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని,గ్రామాలు బాగుంటాయని మంత్రి తెలిపారు.గృహలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా 200 యూనిట్ల వరకు కరెంటును ఇవ్వడం జరిగిందన్నారు. అనిమహిళలకు సమచిత స్థానం కల్పిస్తున్నామని, దానిలో భాగంగా మహిళలు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, పాలకులు,ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలేరులో గిడ్డంగులను ఏర్పాటు చేస్తాం

## మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ఆలేరు సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియా గాంధీ,ఇచ్చిన ఆరు గారెంటీలను నెరవేరుస్తామని ఇచ్చిన మాట శిలాశాసనంగా గుర్తింపు ఉండి నెరవేర్చమని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అన్నారు. అదేవిధంగా పునాది గాని కాలువ పనులు మరో వారం పది రోజులలో మొదలుపెడతామని అన్నారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్,లో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి,ప్రమాణ స్పీకర్ ఉత్సవం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధ్యక్షతన,నిర్వహించిన కార్యక్రమంలో వారు హాజరై మాట్లాడుతూ,రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు ముందుగా తెలియజేశారు.ఆలేరు ప్రాంతం ఎడారిగా ఉందని ఏది ఏమైనా గంధమాల రిజర్వాయర్ పూర్తి చేసినట్లయితే ఆలేరు ప్రాంతం శేషశ్యామలం అవుతుందని అన్నారు.గత ప్రభుత్వాలు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమి చేయలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆలేరు ప్రాంతాన్ని సాగునీరు ప్రాంతంగా చూడాలని కోరిక ఉందన్నారు.ఆలేరు ప్రాంతంలోని గిడ్డంగుల సంస్థలను ఏర్పాటు చేస్తామని మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.కేంద్రంతో కొట్లాడి మిషన్ భగీరథ కి 210 కోట్లు మంజూరు చేయడానికి ఆలేరు ఎమ్మెల్యే కృషి చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఉండి కష్టపడితే ప్రతి ఒక్కరికి ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్,చేత వారితోపాటు డైరెక్టర్లు అయినటువంటి చిలుకు కిష్టయ్య,మోతే మైసయ్య,సముద్రాల సత్యనారాయణ,ఎగిడి యాదగిరి,లకు అందరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు.అనంతరం మార్కెట్ కమిటీ తరఫున మంత్రివర్యులకు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోట్ టి.పి.సి.సి రాష్ట్ర కార్యదర్శి జన ఉపేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఎజాస్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు,కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి,మాజీ ఎంపిపి గంధమల్ల అశోక్,వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్,నాయకులు గాజుల దశరథ,సీత శ్రీహరి,చాడ రాజు,మల్లెల శ్రీకాంత్,అంగడి ఆంజనేయులు,తుంగ కుమార్,సుంకరి విక్రమ్,వల్లపు ఉప్పలయ్య,ముదిగొండ శ్రీకాంత్,ఆలేటి అనిల్,పోరిల సతీష్,మన్యం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





# కాల్వ గండ్లు పూడ్చి నీరు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

**నష్టపోయిన రైతులకు నష్టపరిహారంగా 20వేల రూపాయలు అందించాలి**

**మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య**

**ఖమ్మం సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీరు గండ్లు పడి ప్రణాళిక బద్ధంగా సకాలంలో గండ్లు పూడ్చక పోవడంతో నీరు ఉండి కూడా నీరు అందక ఖమ్మం జిల్లాలో పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం జరిగిందని, సరైన ప్రణాళిక, చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఈ పరిస్థితి నెలకొందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మొన్ననే సీతారామ ప్రాజెక్టును నాగార్జునసాగర్ కు సంఘటతం చేసినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రగల్భాలు పలికారని, ఆ నీటినైనా విడుదల చేసేందుకు కార్యచరణ చేయకపోవడం శోచనీయమన్నారు.

గత కేసిఆర్ ప్రభుత్వంలో నాగార్జున సాగర్ 500 అడుగుల నీరు ఉన్నా కూడా రైతుల పంటలను కాపాడారని, నాగార్జునసాగర్ నీరు లేకపోయిన తరుణంలో కూడా కాలేశ్వరం నుండి ఎస్ఆర్ఎస్పీ బయన్నవాగు ద్వారా నీటిని పాలేరు చెరువులో నీరు ఉంచి నీరు సరిపోని తరుణంలో మూడు తడులకు పంటలకు నీరు అందించి రైతులను ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఆదుకున్నామని తెలిపారు.

జిల్లాలో ముగ్గురు మంత్రులు నుండి కూడా రైతులను ఆదుకోవడంలో వైఫల్యం చెందటం పట్ల రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారని, మొన్న వచ్చిన వరదల్లో రైతులకు వరదల నష్టం జరిగితే, నేడు భిన్నంగా నీరు ఉండి కూడా సకాలంలో గండ్లు పుడ్చక ప్రభుత్వ వైఫల్యంతో రైతులకు పంట నష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరానికి 20,000 రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చినా కూడా వారి నష్టాన్ని రక్షించబడదని, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల నీరు అందక నెరలు బాసి చేతికి వచ్చి ఎండిపోయిన పంటలకు నష్టపరిహారంగా 20వేల రూపాయలు ప్రభుత్వం రైతులకు సర్వే



నిర్వహించి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నీటిని వదలని తరుణంలో రైతులు పెద్ద ఎత్తున నిరసనను వ్యక్తం చేసి ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నీటిని వదిలేందుకు వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సర్వం కోల్పోయిన కుటుంబానికి న్యూ డెమోక్రసీ నాయకులు సతీష్ ఆర్థిక సహాయం

**చర్ల సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

చర్ల మండలం లింగాపురం గ్రామంలో గత మూడు రోజుల క్రితం గురువారం రాత్రి 11 గంటల సమయంలో కరెంట్ షాక్ సర్క్యూట్ జరిగి కాకర్ల ముత్యాలరావు గడ్డిగుడిసె సామాన్లు కాలిపోయి నిరాశ్రయులుగా ఉన్న కుటుంబానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ బియ్యం, గిన్నెలు, దుప్పట్లు, బట్టలు నిత్యవసర సరుకులు ఇచ్చి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాకర్ల ముత్యాలరావు కుటుంబంకు రాజకీయ నాయకులు వ్యాపార వర్గాలు అధికారులు రైతులు భూస్వాములు ప్రజలు ఆర్థిక సహాయం చేయాలని అట్లాగే భద్రాచలం శాసనసభ్యులు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి పక్కా ఇల్లు కట్టించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అయిదు లక్షల రూపాయలు చెల్లించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా కోరడం జరుగుతా ఉన్నది దశాబ్ద కాలంగా చర్ల మండలానికి ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పాలకొలను అనేకసార్లు కోరడం జరిగింది. ఆందోళన కార్యక్రమాలు కూడా చేయడం జరిగింది అయినా ఎవరు సహకరించలేదు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా చొరవ తీసుకొని చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం నుండి ఫైర్ ఇంజన్ రావాలంటే గంటన్నర రెండు గంటల సమయం పడుతుందని, ఈ లోపు ఇల్లు మొత్తం కాలి బూడిద అవుతున్నాయని, ఆకులు కాలినంక చేతులు పట్టుకున్నట్లు అన్న సామెతలా ఉందన్నారు. చర్ల ఆదివాసి మండలంపై ఎందుకు ఈ పాలకులకు అధికారులకు చిన్న చూపని న్యూ డెమోక్రసీ పార్టీగా ప్రశ్నిస్తున్నాని చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయకపోతే ఎమ్మెల్యేల ఇళ్లను మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని ప్రజా ఉద్యమాలు దశల వారీగా కొనసాగిస్తామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాముల అమరావతి, బండార్ రామకృష్ణ, తడికల నరేష్, మై ఫా చిరంజీవి, రాజేష్, సంతోష్, రామ్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్ లో పథకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అభినందించారు. ఈనెల 20వ తేదీ హైదరాబాద్ లో జరిగిన జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో ములకలపల్లికి చెందిన ఎం. పవన్ హై జంప్ లో బంగారు పథకాన్ని, పాల్వంచ కు చెందిన బి డికేష్ సౌమిత్ 400 మీటర్ల హార్డిల్స్ లో కాంస్య పథకాన్ని సాధించిన క్రీడాకారులను కోచ్ పి. నాగేందర్ ను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను చదువుకునే రోజులలో 400 మీటర్ల పరుగు పందెం పోటీలలో అనేక పథకాలను గెలుపొందనని గుర్తు చేసుకున్నారు. గ్రామీణ క్రీడాకారులు ఎక్కువగా రాణిస్తారని అన్నారు. జిల్లాలో అథ్లెటిక్స్ ప్రాక్టీస్ కు 400 మీటర్ల ట్రక్ అవసరాన్ని జిల్లా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె మహీధర్ కలెక్టర్ కు వివరించగా వెంటనే స్పందించిన కలెక్టర్ శ్రీ రామచంద్ర గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ ను పరిశీలించవలసిందిగా జిల్లా క్రీడల అధికారి ఎం పరంధామరెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు, జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి, వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు వై. వెంకటేశ్వరరావు, అంతర్జాతీయ అథ్లెట్ అన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో ఆదివారం సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, సిబ్బంది పర్యవేక్షించారు.

దేవాలయంలో సాంస్కృతిక కార్యక్రమం

తెలంగాణ భాషా సంస్కృతికశాఖ, దేవాదాయ ధర్మాదాయశాఖ వారు తలపెట్టిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం దేవాలయ ప్రాంగణంలో గల కళావేదిక పై బి. సుశీలదేవి, హైద్రాబాద్ వారిచే హరికథాను "శ్రీ పద్మావతి శ్రీనివాస కళ్యాణం పార్ట్-1" కాలక్షేపం నిర్వహించబడినది. ఈ హరికథా కాలక్షేపం కథను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. వీరు వినిపించిన హరికథా భక్తులను ఎంతగానో అలరించింది.

# విద్యార్థులు చదువులతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపేలా చూడాలి.

**భద్రాద్రి కొత్తగూడెం,సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం పాల్వంచ పట్టణం శ్రీనివాస కాలనీలోని మినీ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీలను తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా ప్రతిభ కనబరచాలన్నారు. ఆ దిశగా విద్యార్థులను వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నేటితరం విద్యార్థులు సెల్ ఫోన్లు, యూట్యూబ్ లో నిమగ్నమై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, అలా కాకుండా ఆసక్తితో చదువుతూనే, అటు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటే వారిలో మానసిక వికాసంతో పాటు దేహదారుఢ్యం వికసిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా భవిష్యత్తు యువతరం ఆరోగ్యవంతంగా, ఉత్సాహంగా తమ లక్ష్యంలో రాణించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ పరంధామ రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, డాక్టర్ యుగంధర్ రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు, విజయబాబు, తదితరులు పాల్గొన్నారు.




# కేటీఆర్ కొత్త డ్రామా: ఆది శ్రీనివాస్

హైదరాబాద్, సెప్టెంబరు 22 : అమృత్ టెండర్లలో అక్రమాలు నిరూపిస్తే.. మంత్రి పదవికి రాజీనామా చేస్తానని పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన సవాల్‌కు కేటీఆర్ సమా?ధానం చెప్పలేక దాటవేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. రాజీనామా చేయాల్సి వస్తుందని భయపడే.. సిట్టింగ్ జడ్జితో విచారణ అంటూ కొత్త డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓపెన్ టెండర్లలో అర్హత సాధించిన వారికే కాంట్రాక్టు వచ్చిందని, రూ.3,516 కోట్ల టెండర్లు పిలిస్తే ఆయన రూ.8 వేల కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాంట్రాక్టు పొందిన సృజన్‌రెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అల్లుడనే విషయం ముందు కేటీఆర్ తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు. అమృత్ టెండర్లపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ బీఆర్ఎస్ నేతలను టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్‌గౌడ్ ప్రశ్నించారు. కాగా, సింగరేణి కార్మికులకు బోనస్‌పై బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన బోనస్ కంటే రూ.20వేలు అధికంగా ఇస్తున్నామని స్పష్టం చేశారు.




# ‘జమిలి’ సిఫారసు శాసనమయ్యేనా?

ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఒక అత్యున్నతస్థాయి కమిటీని నియమించడంలో ప్రభుత్వ నిజ ఉద్దేశం ఆ కమిటీ పరిశీలనాంశాలు బహిర్గతం చేశాయి. ‘ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరీక్షించి సిఫారసులు చేయాలని....’ మొదటి పరిశీలనాంశం నిర్దేశించింది. లోక్‌సభ ఎన్నికలు, 29 రాష్ట్రాల, (శాసనసభ ఉన్న) కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించడం సాధ్యమూ, వాంఛనీయమూ అన్నది ఆ అత్యున్నత స్థాయి కమిటీకి ప్రభుత్వ సూచిత ఆదేశం. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదనకు వ్యతిరేకంగా సిఫారసు చేయాలనే ఆదేశం ఆ కమిటీకి లేదు. ఆ కమిటీ నిష్ఠాపూర్వకంగా ఆ ఆదేశాన్ని పాటించింది.



ఆ అత్యున్నత స్థాయి కమిటీ కూర్పు సైతం ప్రభుత్వ వాస్తవ ఉద్దేశాన్ని వెల్లడించింది. చైర్మన్, 8 మంది సభ్యులలో రాజ్యాంగ నిపుణుడు ఒకే ఒక్కరు ఉన్నారు. మరో సభ్యుడు పార్లమెంటరీ కార్యసరళిలో ప్రవీణుడు. అయితే ఆయనకు న్యాయవాద వృత్తిలోను, న్యాయ శాస్త్ర బోధనలోను బొత్తిగా ఎటువంటి అనుభవంలేని వ్యక్తి. ఇద్దరు రాజకీయవేత్తలుగా మారిన బ్యూరాక్రాట్లు. ముగ్గురు జీవితాంతం సివిల్ సర్వెంట్లు. సరే, ఆ అత్యున్నతస్థాయి కమిటీకి రామ్‌నాథ్ కోవింద్‌ను చైర్మన్‌గా నియమించడం అలంకార ప్రాయానికే అని చెప్పవచ్చు. కాదూ, ఆ కమిటీకి గాంభీర్యం, హుందా సంతరించేందుకు అయివుంటుంది. ఆ కమిటీ ఏమైనా కావచ్చు కాని, అది కచ్చితంగా రాజ్యాంగ కోవిదుల సంఘం కానేకాదు.

అందరూ ఊహించినట్లుగానే లోక్‌సభకు, రాష్ట్ర శాసనసభలకు ఐదేళ్లకొకసారి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. నాకు తెలిసినంతవరకు ఒక పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి రివాజు లేదు. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ ఎన్నికల విధానాలు పోల్చదగిన నమూనాలు. అమెరికాలో ప్రతినిధుల సభ (కాంగ్రెస్ దిగువ సభ)కు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. దేశాధ్యక్షుడు, రాష్ట్ర గవర్నర్ల పదవులకు ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. అయితే ఏకకాలంలో కాదు. కాంగ్రెస్ ఎగువ సభ సెనేట్‌కు ఆరు సంవత్సరాల వ్యవధిలో మూడు ద్వివార్షిక ఎన్నికలు జరుగుతాయి. ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మనీలోని రెండు రాష్ట్రాలకు ఇటీవల ఎన్నికలు జరిగాయి. వాటి వాటి ఎన్నికల క్రమం ప్రకారమే అవి జరిగాయి. ఆ క్రమం బండేస్టాగ్ (నేషనల్ పార్లమెంట్)కు జరిగే ఎన్నికల క్రమానికి భిన్నమైనది.



ఫెడరల్, పార్లమెంటరీ ప్రజాస్వామ్య భావనకు విరుద్ధమైన ప్రతిపాదనను కోవింద్ కమిటీ అధ్యయనం చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రభుత్వం ప్రజా ప్రతినిధులకు ప్రతిరోజూ జవాబుదారీగా ఉండాలి. కార్యనిర్వాహక వర్గానికి ధ్రువపరిచిన పదవీకాలం ఉండదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని అనుసరించే విషయమై రాజ్యాంగ సభ కూలంకషంగా చర్చించింది. అధ్యక్ష తరహా పాలనా వ్యవస్థను రాజ్యాంగ నిర్మాతలు నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వైపే వారు మొగ్గారు. భారతదేశ వైవిధ్యం, బహుళత్వంకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థే బాగా సరిపోతుందని వారు దృఢంగా విశ్వసించారు.

కోవింద్ కమిటీ నివేదిక కొందరికి మాత్రమే అర్థమయ్యే బీజగణిత సూత్రాలు, అతిగా సరళీకరించిన న్యాయ సూత్రీకరణల కలగూర గంప. ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనను అమలుపరిచేందుకు రాజ్యాంగాన్ని విధిగా సవరించవలసిన అవసరమున్నదని కోవింద్ కమిటీ అంగీకరించింది. కొత్త అధికరణలు 82ఎ, 83(3), 83(4), 172(3), 172(4), 324ఎ, 325(2), 325(3) ప్రవేశపెట్టడంతో పాటు అధికరణ 327ను సవరించవలసి ఉన్నది. ఈ కొత్త నిబంధనలు, సవరణలు ఒక రాష్ట్ర అసెంబ్లీ పదవీకాల ముగింపు తేదీ, లోక్‌సభ పదవీకాల ముగింపు తేదీ సమకాలికమయ్యేలా చేస్తాయి.

ప్రభుత్వం తలపెట్టినట్లు నవంబర్%-% డిసెంబర్ 2024లో రాజ్యాంగ సవరణలను ఆమోదించారని అనుకుందాం. ఏకకాలంలో ఎన్నికలు 2029లో జరగవలసి ఉంటుంది. మరి 2025, 2026, 2027, 2028 సంవత్సరాలలో జరిగే రాష్ట్ర శాసనసభ (ఇవి మొత్తం 24)ల పదవీకాల వ్యవధి 1 నుంచి 4 సంవత్సరాల పాటు తగ్గిపోతుంది! 2027లో ఒక శాసనసభను ఎన్నుకోవడమంటే కేవలం రెండు సంవత్సరాలకు మాత్రమే అవుతుంది. 2028లో ఎన్నుకునే శాససభలు కేవలం ఒకే ఒక్క సంవత్సరం మాత్రమే ఉంటాయి! ఇటువంటి ఎన్నికలను సదరు రాష్ట్రాల ప్రజలు, రాజకీయ పార్టీలు అంగీకరిస్తాయా? మరి ప్రజల తీర్పు త్రిశంకు సభ (హంగ్ అసెంబ్లీ) ఏర్పడడానికి మాత్రమే దారితీస్తే ఏమి చేయాలి? ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో విశ్వాసాన్ని కోల్పోతే ఉత్పన్నమయ్యే పరిస్థితి ఏమిటి?

ఒక ముఖ్యమంత్రి రాజీనామా చేసినప్పుడు ముఖ్యమంత్రి పదవికి పోటీపడేవారు అవసరమైన మెజారిటీని కూడగట్టుకోలేనప్పుడు ఏమి చేయాలి? అటువంటి పరిస్థితుల్లో సభ ఐదేళ్ల పదవీ కాలంలో మిగిలిన కాలానికి కొత్త అసెంబ్లీని ఎన్నుకునేందుకు మళ్లీ ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుంది కదా. ఆ కొరవ కాలం కేవలం కొన్ని నెలలు మాత్రమే ఉండవచ్చు సుమా! అటువంటి ఎన్నికలు ప్రహసనప్రాయమవుతాయని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

అపార ధనబలం ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థులు (ఎన్నికల బాండ్లతో సంపద్వంతమైన రాజకీయ పార్టీలున్న విషయాన్ని విస్మరించకూడదు) మాత్రమే అటువంటి ఎన్నికలలో పోటీ చేస్తారు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే కోవింద్ కమిటీ సిఫారసులు ముఖ్యమంత్రి తన అధికారాన్ని నిలుపుకునేందుకు బాగా ఉపయోగపడతాయి. అసెంబ్లీని రద్దు చేస్తాననే బెదిరింపుతో అసంతృప్త ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి కట్టడి చేయగలుగుతాడు.

కోవింద్ కమిటీ సిఫారసులు మన ఎన్నికల చరిత్రను గమనంలోకి తీసుకోలేదు. అత్యధిక ప్రజల ఆలోచనలకు అవి విరుద్ధంగా ఉన్నాయి. 1951 నుంచి 2021 దాకా ఏడు దశాబ్దాల కాలంలో రాజకీయ అస్థిర పరిస్థితులు కేవలం రెండు దశాబ్దాల (1981%-1990, 1991-%2000)లో మాత్రమే ఉన్నాయి. 1999 నుంచి అసాధారణ స్థాయిలో రాజకీయ సుస్థిరత నెలకొనివుంది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు / శాసనసభలు తమ ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేశాయి. దఫాలు, దపాలుగా జరిగే ఎన్నికలు ఆర్థికాభివృద్ధిని ప్రతికూలంగా ప్రభావితం చేయదు. యూపీఏ ప్రభుత్వాలు తమ పదేళ్ల పాలనలో 7.5 శాతం సగటు వార్షిక వృద్ధిరేటును సాధించాయి. తమ పదేళ్ల పాలన అంతకంటే మెరుగైన వృద్ధిరేటును సాధించిందని ఎన్డీఏ పదే పదే చెప్పుతోంది. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన రాజ్యాంగ సవరణలకు సంబంధించిన బిల్లులకు పార్లమెంటు ఆమోదాన్ని ఎన్డీఏ ప్రభుత్వం తప్పక పొందగలుగుతుందని కోవింద్ కమిటీ భావించినట్టుంది.

ఆ కమిటీ కచ్చితంగా పొరపడిందని చెప్పక తప్పదు. ఎందుకని? పార్లమెంటులో ఆ బిల్లుల ఆమోదానికి అవసరమైన సంఖ్యా బలం ఎన్డీఏకు ఉన్నదా? లోక్‌సభలో ప్రతిపక్షం 182 మంది ఎంపీల మద్దతును కూడగట్టుకోగలుగుతుంది. రాజ్యసభలో విపక్షానికి 83 మంది ఎంపీలు ఉన్నారు. ఉభయ సభలలోను ఆ సవరణ బిల్లులు ఎట్టి పరిస్థితులలోను ఆమోదం పొంద లేవు బహుళ సంస్కృతులతో, అన్నిటా అపార వైవిధ్యమున్న ఈ సువిశాల భారతదేశంపై ఒకే ఎన్నికల విధానాన్ని రుద్దేందుకే ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదననుద్దేశించారు. ఆ ప్రతిపాదన ఆచరణ సాధ్యంకానిది. అది నిష్ప్రయోజనకరమైనది.

# మా నిజాయితీపై మోదీ దాడి!

## కుట్రతో ఆప్ నేతలను జైలుకు పంపుతున్నారు.. నాకు సొంత ఇల్లు కూడా లేదు.. డబ్బు సంపాదించలేదు

## తోలుమందం నేతలపై అవినీతి ఆరోపణలు ప్రభావం చూపవు పై ప్రభావం చూపుతాయి.. అందుకే రాజీనామా చేశా: కేజ్రీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: ప్రధాని మోదీ కుట్రతో తన నిజాయితీపై దాడి చేస్తున్నారని, ఆమ్ ఆద్మీ పార్టీ నేతలను జైలుకు పంపుతున్నారని ఆ పార్టీ అధినేత కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీ సీఎం పదవి నుంచి వైదొలగిన తర్వాత తొలిసారిగా ఆయన ప్రజల ముందుకు వచ్చారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన సభలో కేజ్రీవాల్ మాట్లాడుతూ ‘గత పదేళ్లుగా మేం ప్రభుత్వాన్ని నిజాయితీగా నడుపుతున్నాం. దీంతో మాపై గెలవాలంటే మా నిజాయితీపైనే దాడి చేయాలని మోదీ భావించారు. అందుకే కేజ్రీవాల్, సిసోడియా, ఇతర ఆప్ నేతలను అవినీతిపరులుగా నిరూపించేందుకు, వారందరినీ జైల్లో పెట్టేందుకు మోదీ కుట్ర పన్నారు. గత పదేళ్ల పాలనలో నేను డబ్బు సంపాదించలేదు.

గౌరవాన్ని, ప్రజల ప్రేమను మాత్రమే సంపాదించాను. దేశ రాజకీయాలను మార్చడానికి, భారత మాత కోసం నేను రాజకీయాల్లోకి వచ్చాను. డబ్బు సంపాదించాలనుకుంటే.. ఐటీశాఖ ఉద్యోగంలో ఉన్నప్పుడే ఆ పని చేసేవాడిని. తోలుమందం నేతలు(ఇతర పార్టీల నాయకులు) అవినీతి ఆరోపణలను పట్టించుకోరు. కానీ, నేను పట్టించుకుంటాను. బీజేపీ నేతలు దొంగ, అవినీతిపరుడు అనడం నా హృదయాన్ని గాయపరిచింది. అందుకే బాధతో రాజీనామా చేశాను. నాకు సొంత ఇల్లు కూడా లేదు. తమ ఇల్లు తీసుకోవాలని ప్రజల నుంచి నాకు ఫోన్లు వస్తున్నాయి. దసరా నవరాత్రులు మొదలైనప్పుడు సీఎం బంగ్లాను ఖాళీ చేసి, వారి(ఢిల్లీ ప్రజలు)లో ఒకరి ఇంటికి వెళ్లి నివసిస్తాను’ అన్నారు. త్వరలో జరుగనున్న ఢిల్లీ ఎన్నికలు తనకు అగ్ని పరీక్ష అని వ్యాఖ్యానించారు.

బీజేపీలో చేరకపోతే చంపేస్తామన్నారు

బీజేపీలో చేరకపోతే జైలులోనే చంపేస్తామంటూ తనకు బెదిరింపులు వచ్చాయని ఆప్ నేత సిసోడియా చెప్పారు. “జర్నలిస్టుగా ఉన్నప్పుడు 2002లో రూ.5 లక్షలతో ఫ్లాట్ కొన్నా. దాన్ని తీసేసుకున్నారు. నా బ్యాంకులోని రూ.10లక్షలను స్తంభింపజేశారు. కుమారుడి కాలేజీ ఫీజుల కోసం అడుక్కునేలా చేశారు” అంటూ ఆవేదన చెందారు. గత 26 ఏళ్లుగా అరవింద్ కేజ్రీవాల్‌ను అన్నగా భావిస్తున్నానని, ఈ రామ లక్ష్మణులను ఏ రావణుడూ విడదీయలేరని అన్నారు. ప్రజల తీర్పు పొందిన తరువాతే పదవులు చేపడుతామని చెప్పారు.

ఆడ్వాణీకి వర్తించిన రూల్ మోదీకి వర్తించదా?

ప్రతిపక్ష పార్టీలను విచ్ఛిన్నం చేయడం, అవినీతిపరులైన రాజకీయ నాయకులకు ఆశ్రయం కల్పించడం ద్వారా మోదీ అనుసరిస్తున్న విధానంపై ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు ఈ సందర్భంగా కేజ్రీవాల్ ఐదు ప్రశ్నలు సంధించారు. అత్యధిక మంది అవినీతి నేతలను మోదీ తన పార్టీలో చేర్చుకున్నారని, ఆయనే ఒకప్పుడు వారందరినీ అవినీతిపరులన్నారని కేజ్రీవాల్ గుర్తుచేశారు. ఇలాంటి రాజకీయాలను ఆర్ఎస్ఎస్ ఆమోదిస్తుందా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు.

అలాగే, బీజేపీలో రిటైర్‌మెంట్ వయసు(75 ఏళ్లు) నిబంధన ఎల్‌కే ఆడ్వాణీకి వర్తించినట్టే, మోదీకీ వర్తిస్తుందా? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. మోదీకి ఆ నిబంధన వర్తించదని అమిత్‌షా అంటున్నారని కేజ్రీవాల్ చెప్పారు. బీజేపీకి సైద్ధాంతిక గురువు అయిన ఆర్‌ఎస్ఎస్ అవసరం తమ పార్టీకి లేదని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించినప్పుడు భగవత్‌కు ఏమనిపించింది? అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. బీజేపీ ప్రస్తుత రాజకీయాల పట్ల భగవత్ సంతృప్తి చెందుతున్నారా? అని కూడా కేజ్రీవాల్ ప్రశ్నించారు.



# కోచింగ్ సెంటర్లపై కేంద్రం కొరడా



న్యూఢిల్లీ, సెప్టెంబరు 22: సరైన బోధన, ఇతర సదుపాయాలు కల్పించకుండా విద్యార్థుల నుంచి ఇష్టారీతిన ఎన్‌రోల్‌మెంట్ ఫీజును వసూలు చేసిన కోచింగ్ సెంటర్లపై కేంద్రం కొరడా ఝుళిపించింది. సివిల్స్, ఐఐటీతో పాటు వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఎన్‌రోల్‌మెంట్ ఫీజులో రూ.కోటిని ఆయా శిక్షణా కేంద్రాల నుంచి జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్) రీఫండ్ చేయించింది. దేశవ్యాప్తంగా విద్యార్థుల నుంచి అందిన ఫిర్యాదుల నేపథ్యంలో వినియోగదారుల మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవడంతో ముందు దశలోనే రీఫండ్‌ను ప్రాసెస్ చేశారు.
విద్యార్థులు తమ ఫిర్యాదులను 1915కు ఫోన్ చేసి లేదా www.consumerhelpline.gov.in పోర్టల్ ద్వారా తెలియజేయవచ్చు’ అని సూచించారు. కాగా, విద్యార్థుల ఆత్మహత్యలపై ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపవర్ సంస్థ మెంటల్ హెల్త్‌కేర్ పేరుతో సర్వే నిర్వహించింది. ప్రతి వంద మంది విద్యార్థుల్లో 69మంది తమలో ఆత్మహత్య సంకేతాలను గుర్తించలేకపోతున్నారని ఈ సర్వే తెలిపింది.

# హిందూత్వంపై వ్యంగ్యాస్త్రాలు మానుకో

## నటుడు ప్రకాశ్‌రాజ్‌కు వీహెచ్‌పీ హెచ్చరిక

హైదరాబాద్, సెప్టెంబరు 22 (: వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదం విషయంలో కవ్వింపు చర్యలకు దిగి పరువు తీసుకోవద్దని నటుడు ప్రకాశ్‌రాజ్‌ను విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) హెచ్చరించింది. ఈ మేరకు ఆదివారం వీహెచ్‌పీ తెలంగాణ ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఓ ప్రకటన విడుదల చేశారు. తిరుమల తిరుపతి లడ్డూ ప్రసాదం వివాదంలో హిందూ విశ్వాసాలపై నమ్మకం లేని వ్యక్తులు తలదూర్చడం ఏ మాత్రం క్షమార్హం కాదన్నారు. ‘చిన్న విషయాన్ని పెద్దది చేసి, ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయవద్దు’ అంటూ ప్రకాశ్ రాజ్ వ్యంగ్యంగా మాట్లాడటాన్ని బాలస్వామి తీవ్రంగా ఖండించారు. ఇది రాజకీయ విమర్శలకు సంబంధించిన అంశం కాదని స్పష్టం చేశారు. కాగా, దేశవ్యాప్తంగా సనాతన ధర్మ బోర్డును ఏర్పాటు చేసి, దాని ద్వారానే హిందూ దేవాలయాల నిర్వహణ కొనసాగాలని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభిప్రాయానికి విశ్వహిందూ పరిషత్ సంపూర్ణ మద్దతు తెలుపుతోందని బాలస్వామి ప్రకటించారు.

# శ్రీవారి ఆలయంలో ప్రారంభమైన మహా శాంతి యాగం..

తిరుమల: శ్రీవారి ఆలయంలో మహా శాంతి యాగం ప్రారంభమైంది. ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు హోమం నిర్వహిస్తున్నారు. తిరుమల.. శ్రీవారి లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యిలో కల్తీ కారణంగా శ్రీవారి ఆలయంలో హోమాన్ని నిర్వహిస్తున్నామని.. హోమం పూర్తి అయిన తరువాత లడ్డూ పోటుతో పాటు ఆలయంలో పంచగవ్యాలతో సంప్రోక్షణ కార్యక్రమాని నిర్వహిస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. సోమవారం రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో.. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహా శాంతి హోమాన్ని నిర్వహిస్తారు. ముందుగా మహ శాంతి యాగం, వాస్తు హోమం నిర్వహణ జరుగుతుంది. చివరిగా పంచగవ్యాలతో అర్చకులు సంప్రోక్షణ నిర్వహించనున్నారు. కాగా శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలకు ఆటంకం కలగకుండా ఒక్క రోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయించారు.
తిరుమల పవిత్రతకు ఉద్దేశపూర్వకంగానే పాతర వేశారని తేలిపోయింది. తవ్వేకొద్దీ జగన్ అరాచక పాలన సృష్టించిన సంక్షోభం తెలిసి వస్తోంది. అధికారంలోకి రావడం రావడమే తిరుమల పాలనను అస్తవ్యస్తం చేసేశారు. అత్యంత వివాదాస్పదులుగా ముద్రపడిన తన బంధువులకు, అధికారులకు టీటీడీ పగ్గాలు అప్పగించి, వారి ఇష్టారాజ్యానికి కలియుగ దైవాన్నీ, భక్తులనూ వదిలేశారు. నాణ్యతకు, పవిత్రతకు భరోసా ఇచ్చిన డెయిరీల నుంచి నెయ్యి సేకరణను ఆపివేయించడం జగన్ అరాచకపర్వానికి పరాకాష్ఠ. నచ్చిన కంపెనీలకు నెయ్యి కాంట్రాక్టు ఇవ్వడానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన లడ్డూ పవిత్రతను సైతం మంటగలిపేశారు.

రాష్ట్రంలోని టీటీడీ సహా ప్రముఖ ఆలయాల అవసరాల కోసం నెయ్యిని స్థానిక సహకార డెయిరీల నుంచి కొనుగోలు చేసేవారు. తిరుమల పవిత్రతను, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్థానిక డెయిరీల నుంచి మంచి నెయ్యిని సేకరించేవారు. దీనికోసం అప్పటి ప్రభుత్వాలు జీవో 418ను కూడా జారీచేశాయి. ఈ ప్రక్రియను ఈ – ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా చేపట్టాలని అందులో స్పష్టంగా పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడటానికి తీసుకున్న ఈ నిర్ణయాన్ని మరింత బలపరుస్తూ 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం మరొక సర్క్యులర్ జారీచేసింది. ప్రముఖ ఆలయాల్లో ఉపయోగించే నెయ్యిని కూడా స్థానిక సహకార డెయిరీల నుంచి కొనుగోలు చేయాలని అందులో స్పష్టం చేసింది. ఆ తర్వాత కొద్ది మాసాలకే టీడీపీ ప్రభుత్వం దిగిపోయింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2020లో నెయ్యి ప్రొక్యూర్‌మెంట్ విధానంలో మార్పులు తీసుకువచ్చింది. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ అప్పటివరకు తిరుమల ఆలయం అవసరాల కోసం సరఫరా చేస్తున్న నందినీ బ్రాండ్ నెయ్యిని నిలిపివేసింది. దీంతో తిరుమల పవిత్రత అనేది పూర్తిగా సంక్షోభంలో పడిపోయింది. రివర్స్ టెండరింగ్ విధానం ద్వారా గత జగన్ ప్రభుత్వం నాడు ఎంపిక చేసిన ఐదు కంపెనీల్లో ఒకటి సరఫరా చేసిన నెయ్యిలోనే పంది, ఎద్దు కొవ్వు, చేప నూనెలు, వెజిటబుల్ ఆయిల్ ఉన్నట్టు బయటపడటం, దానిపై దేశమంతా భగ్గుమనడం తెలిసిందే.
చర్చి, మసీదులో జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది.. పవన్
తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేయడం దుర్మార్గమైన చర్య అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. లడ్డూకు వినియోగించిన నెయ్యిలో పశువుల కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె, సోయా, సన్ ఫ్లవర్ లాంటి ఇతర నూనెలు ఉన్నట్లు ఎన్‌ఏడీబీ సీఏఎల్‌ఎఫ్ ల్యాబ్ నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. వైసీపీ హయాంలో ఇలాంటి నేతిని వినియోగించిన లక్ష లడ్డూలను అయోధ్య రామ జన్మభూమి మందిరానికి టీటీడీ పంపి చాలా పెద్ద తప్పు చేసిందని అన్నారు. హిందువులు మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వు కలపడం నీచమైన చర్య అని దుయ్యబట్టారు. ప్రతి హిందువూ, ధర్మాన్ని పాటించే ప్రతి వ్యక్తి దీన్ని ఖండించి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

తిరుపతి లడ్డూ ప్రసాదం అపవిత్రమైన నేపథ్యంలో క్షమించమని వేంకటేశ్వర స్వామిని కోరుతూ పవన్ కల్యాణ్ ఆదివారం ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట గల శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష మాలధారణ తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ... కేబినెట్, అసెంబ్లీలో చర్చించి దోషులను కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. “తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా జగన్ వారిని ఎలా సమర్థిస్తారు? కోట్ల మంది హిందువులు స్వీకరించే ప్రసాదాన్ని అపవిత్రం చేస్తారా? దోషులకు శిక్ష పడాల్సిందే. చర్చి, మసీదులో ఇలా జరిగితే దేశం అల్లకల్లోలం అయిపోయేది. ప్రపంచం అంతా మాట్లాడేది. గ్లోబల్ న్యూస్ అయ్యేది. అదే హిందువులకు జరిగితే మాట్లాడకూడదా? సెక్యూలర్ వ్యవస్థకు విఘాతం కలుగుతుందా? హిందువులకు మనోభావాలు ఉండవా? ఏ మతంపై దాడి జరిగినా ఇలాగే స్పందిస్తాం. గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను. తిరుమలలో జరిగిన విధంగా ఒక చర్చికి అపవిత్రం జరిగితే ఊరుకుంటావా? ఒక మసీదుకు జరిగితే ఊరుకుంటావా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.



# ఘనంగా ప్రజా గ్రంథాలయం దశాబ్ది ఉత్సవాలు



## హాజరైన పలువురు ప్రముఖులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం దశాబ్ది ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు సీఎంఓ ఓఎస్డి వేముల శ్రీనివాసులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నమస్తే తెలంగాణ దినపత్రిక, ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం సంయుక్తంగా ప్రతి యేడు జాతీయస్థాయి కథల పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 2023 – కథల పోటీల్లో గెలుపొందిన విజేతలకు, శ్రీ. శే కోడూరి రాజయ్య స్మారక క్విజ్ పోటీ విజేతలకు ఈ ఉత్సవాల్లో బహుమతులు ప్రధానం చేశారు. మండలంలోని వంగర బాలికల గురుకుల విద్యాలయం నుండి పలువురు విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొని, బహుమతులు గెలుపొందారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ ప్రసంగించారు. ముల్కనూర్ లో 2014 లో ఏర్పాటుచేసిన ప్రజా గ్రంథాలయం, నేడు దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రంథాలయాల ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. గ్రంథ పఠనాన్ని నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. స్థానిక యువత ఈ గ్రంథాలయాన్ని వినియోగించుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ఓఎస్డి వేముల శ్రీనివాసులు, గ్రంథాలయ నిర్వాహకులు మాజీ జెడ్పిటిసి వంగ రవి, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎదులాపురం డాక్టర్ తిరుపతి, ప్రిన్సిపల్ ఆఫ్రిన్ సుల్తానా, పల్ల ప్రమోద్ రెడ్డి, తాళ్ల వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో మరమ్మతులకు నోచుకోని విద్యుత్ పనులు...

### ప్రకటనలకే పరిమితమైన విద్యుత్ ఏ ఈ మహేంద్రబాబు ప్రకటనలు...
### క్షేత్రస్థాయిలో మిగిలిపోయిన విద్యుత్ మరమ్మతు పనులు...
### కొన్ని విద్యుత్ మరమ్మతు పనులకే పరిమితమైన విద్యుత్ బాట...



**మహబూబాబాద్/గార్ల /సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్...**
మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో గత కొన్ని రోజులుగా క్షేత్రస్థాయిలో విద్యుత్ మరమ్మతు పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలలో విద్యుత్ సమస్యలు తీష్ట వేసినప్పటికి సమస్యలు పరిష్కరించడంలో విద్యుత్ ఏ ఈ మహేంద్రబాబు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇందుకు నిదర్శనమే నితిన్ మృతి చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో మరమ్మత్తు పనులు పూర్తి చేయకుండానే చేసినట్లు ఏ ఈ ప్రకటించుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సెప్టెంబర్ 10నాడు విద్యుత్ ఏ ఈ మహేంద్రబాబు ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ గార్ల మండలంలో సుమారు 100 విద్యుత్ పోల్స్ వరకు విరిగిపోవడం వల్ల విద్యుత్ అంతరాయం కలిగిందని, కేవలం మున్నేరు పరిసర ప్రాంతంలోనే పరిస్థితులు అనుకులించక వ్యవసాయ విద్యుత్ కి అంతరాయం కలిగిందని మిగతా ప్రాంతాల్లో విద్యుత్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యుత్ ని పునరుద్ధరించడం జరిగిందని ప్రకటించారు. అదేవిదంగా సెప్టెంబర్ 10 నాడు సంఘటన స్థలాన్ని ఎస్ ఈ నరేష్ కూడా సందర్శించి విద్యుత్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రైతులకు వ్యవసాయానికి పూర్తి స్థాయిలో విద్యుత్ అందించాలని సూచించినట్లు విద్యుత్ ఏ ఈ మహేంద్రబాబు తెలిపారు. కానీ ఈ ప్రకటనలు కేవలం ప్రకటనకే పరిమితమయ్యాయని ఆరోపణలు వస్తున్నాయి. ఒకవేళ విద్యుత్ ఏ ఈ మహేంద్రబాబు ప్రకటించినట్లు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ మరమ్మత్తు పనులు పూర్తి చేసి ఉంటే నితిన్ మరణించి ఉండేవాడే కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం మూలంగానే కొన్ని రోజులుగా గార్ల మండల వ్యాప్తంగా గండి, గోపాలపురం, గార్ల ప్రాంతాల్లో మేత కోసం వెళ్లిన మూగజీవాలు మృతి చెందిన ఘటనలు పాఠకులకు విధితమే. గార్ల మండలంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ మరమ్మతు పనులు పూర్తి కాకుండా నిర్లక్ష్యం వహించినందుకే నితిన్ మృతి చెందారని, ఇందుకు సంబంధిత విద్యుత్ ఏ ఈ మహేంద్రబాబు ను బాధ్యుడిని చేస్తూ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అక్టోబర్ 20న మెగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బసంత్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ చదువుకున్న పది సంవత్సరాల బ్యాచుల వారీగా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం అక్టోబర్ 20న నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. ... 1984 నుండి 1994 మొదటి ఎస్ఎస్సిబ్యాచ్ నుండి పది బ్యాచ్ల ఆత్మీయ సమ్మేళనం... అల్మినీ మెగా ప్రోగ్రాం అక్టోబర్ 20వ తేదీ జరిగే ప్రోగ్రామ్ గురువులను ఆహ్వానించాలని చర్చించడం జరిగింది.. ఆదివారం బసంత్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్లో.. మినీ గెట్ టుగెదర్ జరిగింది... ఈ కార్యక్రమంలో.... పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ గ్రామ కోఆర్డినేషన్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది..... ప్రోగ్రాం కన్వీనర్ గా దేవి లక్ష్మీనరసయ్య.. కోశాధికారులుగా.. తాటిపాముల రమేష్.. ఏ రాజేశం. ఆర్ శ్రీనివాస్.. కెవష్టి శంకర్.. ఇన్చార్జిలుగా.. తోడేటి రవికుమార్... ఫసియుద్దీన్ఆడెపు నగేష్.. ఆంజనేయులు.. తాజుద్దీన్.. మంజులత. శ్రీనివాస్.. ఇంకా పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

## ఆద్యంతం అలరించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### మధురానుభూతిని కలిగించేది విద్యార్థి దశ





**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బ్యాచ్ 2011-12 చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు.ఆదివారం మన్నెంపల్లి గ్రామంలోని స్కూల్లోఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో విద్యాబుద్ధులు నేర్పించి ప్రయోజకులను చేసిన అప్పటి ఉపాధ్యాయులను ముఖ్యఅతిథులుగా ఆహ్వానించి, వారిని ఘనంగా సత్కరించి పాదాభివందనాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఎక్కడెక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు అందరూ ఒకచోట చేరి గతంలో పాఠశాలలో చదువుకున్నప్పటిమధుర జ్ఞాపకాలను, అనుభవాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆత్మీయ పలకరింపుతో యోగక్షేమాలు తెలుసుకొని ఉల్లాసం, ఉత్సాహం, ఆనందోత్సవాలతో ఆత్మీయ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు సుదగోని సదయ్య, ఆసోద సృజన్, సాయి, వెంకటనర్సయ్య, గోపి కృష్ణ, ఆనంద రెడ్డి, వినయ్ గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు.

## విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి కేసు నమోదు- ఎస్సై బి నరేష్.



**నాగర్ కర్నూల్ జిల్లా /తెలకపల్లి/ సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్ )**
విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్ ఐ బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కారువంగ గ్రామానికి చెందిన సామ నిరంజన్(55) గ్రామంలోని గుండేటి కుంట దగ్గర ఉన్న తన వ్యవసాయ పొలంలో రోజు మాదిరిగా ఆదివారం మిరప తోటకు నీళ్లు పెట్టేందుకు కింద పడిపోయిన విద్యుత్ వైరు తీస్తుండగా ప్రమాదవశాత్తు కుడి చేతికి విద్యుత్ షాకుకు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని భార్య సామ లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి నరేష్ తెలిపారు. రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## ప్రతి ఆదివారము చిన్నారులకు సత్య సాయి బాలవికాస్ తరగతులు



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్ )**
నాగర్ కర్నూల్ పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం చిన్నారులకు బాల వికాస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు.భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు 1963లో సూచించిన విధంగా చిన్నారులకు 6 నుండి 9,మరియు10 నుండి 12సంవత్సరాల చిన్నారులందరికీ ప్రత్యేకంగా పాఠ్యాంశ ప్రణాళిక ప్రకారం బాల వికాస్ తరగతులు నిర్వహిస్తున్నట్లు బాల వికాస్ గురువు కటకం రాఘవేందర్ తెలిపారు.ఆదివారం నాడు మార్కెట్ యార్డులో బాలవికాస్ తరగతులకు హాజరైన చిన్నారులు ప్రత్యేకంగా ఆటలపాటులతో ఉత్సాహంగా పాల్గొన్నారు.బాబ వారు సూచించిన విధంగా చిన్నారులలో మానవత విలువలు,భక్తి ఆధ్యాత్మికత,క్రమశిక్షణ,ప్రేమా,సేవ తత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి ఆదివారం బాలవికాస్ గురువులచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. బాల వికాస్ తరగతులు సాయి మందిరం,మార్కెట్ యార్డ్, గ్లోబల్ స్కూల్,శ్రీనగర్ కాలనీలతో ఎండబెట్ల, ఉయ్యాలవాడ గ్రామాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 300 మంది విద్యార్థులకు పైగా పాల్గొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలవికాస్ గురువులు రాఘవేందర్, కొండూరు లలిత చిన్నారులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగానే మృతి చెందిన నితిన్...

### నితిన్ కుటుంబానికి రు. 20లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి...
### కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి...
### ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ, ప్రభుత్వ అన్ని రకాల పథకాలు వర్తింప చేయాలి...
### కట్టెబోయిన శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు...



**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్...**
వరి పొలంలో మందు పిచికారీ చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందిన గుగులోత్ నితిన్ (20)కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, నితిన్ కుటుంబానికి రు. 20లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం, పొమ్యాతండా గ్రామానికి చెందిన గుగులోత్ నితిన్ మృతికి విద్యుత్ అధికారులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ మారమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు. నితిన్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రభుత్వ అన్ని రకాల సంక్షేమ పథకాలను వర్తిపచేయాలని కోరారు.

## ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో గాయత్రి విద్యార్థినికి ప్రశంసా పత్రం

పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్



ప్రజ్ఞా వికాస్ ట్రస్మా ఆధ్వర్యంలో శనివారం రోజు ముచ్చింతల్ లోని చినజీయర్ స్వామి వారి ఆశ్రమంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని చంద్రకారి లయవర్ధిని పాల్గొని చిన జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులలో దాగి ఉన్న లేఖన చిత్ర కళలు ఆటలు తదితర కళలను వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా పలు రకాల పోటీలకు విద్యార్థినీ విద్యార్థులను సమాయత్తం చేయడం వల్లనే ఈ విధంగా మా పాఠశాల పిల్లలు పలు జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటి మా పాఠశాలకు వారి తల్లిదండ్రులకు గొప్ప పేరును తీసుకొనిరావడం ఆనందంగా ఉందన్నారు ప్రశంసా పత్రం సాధించిన విద్యార్థినిని అభినందించారు ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## ఏఐఎఫ్ బీ పార్టీలో సురేందర్ సన్నీ చేరిక.




పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 22 అక్షరం న్యూస్

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో దళిత, ప్రాజా సంఘాల నాయకుడు బొంకూరి సురేందర్ సన్నీ చేరారు. కరీంనగర్ లో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ శేఖర్ ఆద్వర్యంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి సన్నీకి ఆదివారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా సన్నీ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీలోకి ఆహ్వానించిన బండ సురేందర్ రెడ్డి, బండారి శేఖర్ లకు సురేందర్ సన్నీ కృతజ్ఞతలు తెలిపారు

## కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో కురుమ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆదివారం గ్రామంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా గుంటి తిరుపతి, ఉపాధ్యక్షులుగా పెద్ద శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా ఉప్పారపు కుమార్,సంయుక్త కార్యదర్శిగా గుంటి రవి, పాలకవర్గ సభ్యులు గా పెద్దికొమురయ్య, గుంటి బక్కయ్య, గుంటి తిరుపతి, ముత్త ఎల్లస్వామి, కోట కొమురయ్య, పెద్ది కొమరయ్య, పృట ఎల్లస్వామి, పబ్బాల మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీలో ఎన్నికైన సభ్యులకు తాజా మాజీ ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘ కుల పెద్దలు సభ్యులందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ వితరణ



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 22 :

మండలంలోని గోవర్ధనగిరి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు బుక్స్, స్టేషనరీని వితరణ చేశారు. శనివారం కాలిన్స్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధి వంగాల ప్రజ్యోత్ పాఠశాల విద్యార్థులందరికి అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సంస్థ ప్రతినిధి, పాఠశాల ఉపాధ్యాయురాలు మాధవిలత తనయుడు వంగాల ప్రజ్యోత్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అసక్తిగా అభ్యసిస్తూ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం దేవేందర్రెడ్డి, ఉపాధ్యాయులు జానకిదేవి, సుధారాణి, మాధవిలత, సరిత, వనజ పాల్గొన్నారు

# రాష్ట్ర అథ్లెటిక్స్‌లో పతకాలు

## గెలుపొందిన అథ్లెట్లును అభినందించిన...జిల్లా కలెక్టర్ దినేష్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)



ఈ నెల 20 వ తేది హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో ముల్కలపల్లి కి చెందిన ఎం.పవన్ హై జంపు లో బంగరు పతాకాన్ని గెలుపొందగా ,పాల్వంచ కు చెందిన బి.డీకేశ్ సౌమిత్ 400 మీటర్ల హర్డిల్స్ లో కాంశ్య పతకం గెలుపొందిన సందర్భముగా అథ్లెట్లును మరియు కోచ్ పి .నాగేందర్ ను జిల్లా కలెక్టరు దినేష్ వి పాటిల్ అభినందించారు. ఈ సందర్భముగా తను కూడా చదువుకునే రోజులల్లో 400 మీటర్ల పరుగు పందెం పోటిలలో అనేక పతకాలు గెలుపొందానని గుర్తు చేస్కున్నారు . అథ్లెటిక్స్ లో గ్రామీణ క్రిడాకారులు ఎక్కువుగా రాణిస్తారని తెలిపారు. జిల్లా లో అథ్లెటిక్స్ ప్రాక్టీసు కు 400 మీటర్ల ట్రక్ యొక్క అవసరాన్ని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.మహిధర్ కలెక్టరు కు వివరించగా , కలెక్టరు దీనికి స్పందిస్తూ శ్రీ రామచంద్ర గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ గ్రైండ్ ను పరిశీలంచవలసింది గా జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ని ఆదేశించారు.ఈ కార్యక్రమము లో కాంగ్రెస్ నాయకుల కొత్వాల్ శ్రీనివాస రావు ,జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అద్యక్షులు యుగంధర రెడ్డి , వాలీబాల్ సినియర్ క్రిడాకారులు వై .వెంకటేశ్వర రావు ,అంతర్జాతీయ అథ్లెట్ అన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టూ టౌన్ ప్రాంతంలో ఘనంగా ప్రారంభమైన శాఖా మహాసభల పర్వం...

### రానున్న 4 నెలల పాటు మండల స్థాయి నుంచి ఆల్ ఇండియా పార్టీ స్థాయి వరకు మహాసభలు... ఏచూరి స్ఫూర్తిని ముందుకు తీసుకొని వెళ్ళడమే ఆయనకు ఇచ్చే నివాళి.. నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)




ప్రజా ఉద్యమాలను మరింతగా పదును పెట్టడానికి రానున్న 4 నెలల పాటు శాఖ స్థానం నుంచి పార్టీ ఆల్ ఇండియా స్థాయి వరకు వరుసగా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం 57 వ డివిజన్ పరిధిలోని రమణగుట్టపై పార్టీ మూడు శాఖ మహాసభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఎన్ కుమారి, జి. బిక్షం అధ్యక్షతన జరిగిన ప్రారంభసభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 3 సంవత్సరాల కాలంలో జరిగిన పార్టీ నిర్మాణ కార్యక్రమాలపై చర్చించి, మరింతగా చురుకైన కార్యకర్తలకు తర్ఫీదు ఇవ్వడానికి ఈ మహాసభలు వేదికగా తయారు అవుతాయి అని తెలిపారు. రాష్ట్ర, జాతీయ మహాసభలో రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి ప్రజా పోరాటాలకు రూపకల్పన చేయడానికి ఈ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. అక్టోబర్, నవంబర్ నెలలో మండల స్థాయి మహాసభలు జరుగుతాయని, డిసెంబర్ లో పార్టీ ఖమ్మం జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరిలో రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి టౌన్ లో జరుగుతాయని, ఏప్రియల్ లో తమిళనాడు మదురై నగరంలో ఆల్ ఇండియా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ రాజకీయాలను బిజెపి పార్టీ పూర్తి స్థాయిలో కలుషితం చేసింది అని, ఈ నేపథ్యంలో దేశ రాజకీయాలను బిజెపి కు వ్యతిరేకంగా ఒక తాటిపై తేవడానికి ఒక ప్లాన్ ను ఆల్ ఇండియా మహాసభలో రూపొందించడం జరుగుతుంది అని తెలిపారు. రానున్న కాలంలో పార్టీ ఆల్ ఇండియా సెక్రటరీ సీతారాం ఏచూరి ఆశయాలను మరింతగా ముందుకు తీసుకొని వెళ్ళడానికి పార్టీ శ్రేణులు కృష్ణ చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు గోపి సత్యం, భిభి, పి శాంతయ్య, పావని, విజయ, సీతారాములు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనీలాండరింగ్.. పార్సిల్ లో అనుమానా పదార్థాలు ఉన్నాయని పోలీసుల పేరిట ఫోన్ వస్తే నమ్మకండి.. సైబర్ క్రైమ్ డిఎస్పి వెంకటరమణ

జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

డీజీపీ షికా గోయల్ మేడం ఆధ్వర్యంలో రామగుండం సీపీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ వెంకటరమణ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి సార్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఒ కేసు గురించి వివరాలు తెలిపారు.తేదీ 22. 07. 2024 రోజున తన మొబైల్ ఫోన్ కి ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి మీరు ఒక మనీ లాండరింగ్ కేసులో ఉన్నారు ఈ కేసు నుండి మీరు బయట పడాలంటే మీరు నేను చెప్పిన అకౌంట్ నెంబర్ కి చెప్పినంత అమౌంట్ ని పంపించండి మేము మీ డబ్బును చెక్ చేసిన తర్వాత మీ అకౌంట్ కి తిరిగి పంపిస్తాము మేము ముంబై పోలీస్ స్టేషన్ నుండి మాట్లాడుచున్నాము మేము చెప్పిన ప్రకారం చేయకపోతే త్వరగా జైలు కి వెళ్తావు అని బెదిరించగా అతని మాటలు నమ్మి భయంతో విడతల వారీగా 1,43,75,000 రూపాయలు పంపినాడు తర్వాత తాను సైబర్ ఫ్రాడ్ అయ్యిందని తెలుసుకొని అప్పుడు 1930 కి కాల్ చేయడం జరిగింది. తేదీ 21.7.2024 రోజున డిఎస్పి వెంకటరమణ సార్ టీం ఆధ్వర్యంలో దేవుపేట్ వాసిం జిల్లా మహారాష్ట్ర లో ఉంటున్న ఆ వ్యక్తిని సంతోష్ శ్రీకృష్ణ నాగల్కర్ పట్టుకొని విచారించగా అతని వద్దనుండి ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకోవడం జరిగింది ఇందులో నేరస్థుడు తన దగ్గర ఉన్నటువంటి నేరస్తుడి ఫోన్ నెంబర్ చూపించాడు బ్యాంక్ అకౌంట్ లను ట్రాన్సక్షన్స్ ట్రాన్సఫర్లను కమీషన్ కింద కొంత డబ్బులకు అమ్ముకునేవాడు %ఖీతీుబుసఠవతీ% ఇతని బ్యాంక్ అకౌంట్ లను సైబర్ నెలలో ఉపయోగించేవారు ఈ బ్యాంక్ అకౌంట్ లో దేశంలో పద్దెనిమిది నేరాలలో ఉపయోగి ంచినారు మరియు ఎంత అమౌంట్ ట్రాన్స్ఫర్ అయింది ఎన్ని కేసులలో ఈ బ్యాంకు అకౌంట్స్ ఉపయోగించినారు ఈ నేరాలలో ఎంత మంది పాల్గొన్నారు ఇంకా తెలుసుకొనవలసి ఉంది ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా సైబర్ నేరగాళ్లు ప్రజలను పోలీస్ వాళ్ళం మాట్లాడుచున్నాము అని ఫోన్ లు చేసి భయభ్రాంతులకు గురి చేసి పెద్ద మొత్తంలో డబ్బును కాజేసి మోసం చేస్తారు కాబట్టి ఇందులో డబ్బులు పెట్టి మోసపోకూడదు తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 41% నేరాలు ఎక్కువగా ఇవే జరుగుతున్నాయి సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి లేదా డబ్ల్యు డబ్ల్యు డాట్ సైబర్ క్రైమ్ డాట్ జివో వి డాట్ ఇన్ పోర్టల్ లో లాగిన్ అయ్యి పిటిషన్ జనరేట్ చేయాలి అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి లక్ష రూపాయల రాయితో రుణమాఫీ మీద సోషల్ మీడియా మేలు ఏపీకే ఫైల్ ద్వారా లింకులు వస్తున్నాయి వాటిని ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయరాదు. అని డీఎస్పీ వెంకటరమణ తెలిపారు.

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం ముందుండాలి....

బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి

కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 22 (అక్షరం న్యూస్)



ప్రజలేదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం అయ్యేలా బీజేపీ కార్యకర్తలు ముందుండాలని తిమ్మాపూర్ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు సందర్బంగా గొల్లపెల్లి, నేదునూర్, లక్ష్మీదేవిపల్లి, వచ్చునూర్ గ్రామాల్లో మండల శాఖ ఆధ్వర్యంలో పర్యటన చేసారు.ఈ సందర్బంగా శక్తి కేంద్ర సమావేశం ఏర్పాటు చేసారు.వచ్చునూర్ రెవెన్యూ పరిధిలో వివిధ రకాల సమస్యల కోసం అధికార వర్గాల నుండి ప్రజాప్రతినిధుల వరకు వినతిపత్రాలిస్తూ పోరాడాలని అన్నారు.సీనియర్ నాయకులు కరివేద లక్ష్మారెడ్డి, మేడిపల్లి జనార్ధన్ రెడ్డి,కేతిరెడ్డి లక్ష్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, సభ్యత్వ నమోదు సహా ప్రముఖ్ గడ్డం అరుణ్,జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్, వర్ణ దేవేందర్ రెడ్డి, వీణవంక అంజయ్య,బండి స్వామి, మద్దూరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజు 150 మందికి సత్యసాయి నిత్యాన్న ప్రసాద వితరణ



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్ )

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు సూచించిన విధంగా నాగర్ కర్నూల్ సత్యసాయి సేవా సమితి,శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి నిత్యాన్నదానం పథకంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ సాధారణ ఆస్పత్రిలో ప్రతిరోజు 150 మంది వరకు రోగి సాయకులకు భగవాన్ సత్యసాయి అన్న ప్రసాద వితరణ ఉచితంగా చేస్తున్నట్లు కన్వీనర్ హకిం ప్రసాద్ తెలిపారు.ఆదివారం 130 మంది భోజనం స్వీకరించారని తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 నుండి 2:00 వరకు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం వచ్చిన రోగి సహాయకులకు ప్రత్యేకంగా అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.ప్రతిరోజు సాయి భక్తులు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిమే ఈశ్వరయ్య,సాయిప్రకాష్ మన్నేపు రెడ్డి,బొడ్డు స్వామి,ఇరువెంటి బాలయ్య,లక్ష్మణ్,సాయి భక్తులు సేవలో పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ అఫ్ గోదావరిఖని శతాబ్ది వారి ఆధ్వర్యంలో బెంచీలు ఏర్పాటు




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ ప్రజల కోసం, ఇందిరమ్మ కాలని నుండి స్కూలుకు వెళ్లే చిన్న పిల్లలు.మరియు ప్రజలు ఆటో కోసం,గాంధీ విగ్రహం దగ్గర పిల్లలు స్కూల్ ఆటో వచ్చే వరకు నిలబడి వుంటున్నారని పిల్లలు పడుతున్న ఇబ్బందిని శాతాబ్ది లయన్స్ క్లబ్ అఫ్ గోదావరిఖని లయన్ కంకణాల శ్రీదేవి ముకందా రెడ్డి గారికి తెల్పగానే ఆదివారం ప్రజలు, స్కూలు పిల్లలు కూర్చోవడానికి రెండు బెంచీలు ఏర్పాటు చేసినట్లు రెండోవ డివిజన్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ తెలిపారు. మల్లేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ.ప్రజలు,మరియు స్కూల్ కి వెళ్లే చిన్న పిల్లలు ఆటో లు మరియు స్కూలు బస్ కోసం ఎదురు చూస్తు నిలబడి చాల ఇబ్బందులు పడుతున్నారని శేతాబ్ది లయన్స్ క్లబ్ అఫ్ గోదావరిఖని లైయన్ కంకణాల శ్రీదేవి ముకుంద రెడ్డి గారికి తెలిపిన వెంటనే ఇందిరమ్మ కాలని ప్రజల సౌకర్యార్థం రెండు బెంచిలను ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా శతాబ్ది లయన్స్ క్లబ్ అఫ్ గోదావరిఖని కంకణాల శ్రీదేవి ముకుందా రెడ్డి కి రెండో డివిజన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో గడ్డం గణేష్,బండారి సాయి, రంజిత్ సింగ్,కనకరాజు,నరేష్,కాలని వాసులు పాల్గొన్నారు

# భవన నిర్మాణరంగాల కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబరు 22:**

జనగామలో ఈ నెల 27న జరుగనున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా ఐదవ వ హాసభకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీఎన్ఆర్ఎస్ జిల్లా కన్వీనర్ వాతాల యాదగిరి అన్నారు. మండలంలోని నిడిగొండ, కుర్చపల్లి గ్రామాలలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం జిల్లా ఐదవ మహాసభను విజయవంతం చేయాలని ముద్రించిన కరపత్రాలను సంఘం నాయకులు ఆదివారం విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కో-కన్వీనర్ కొమ్మగల్ల కృష్ణ, తిప్పారపు ప్రకాష్, యాదగిరి, శంకర్, స్వామి, కొట్టే ప్రేమకు మార్, ఇమామ్, నరేష్ బాబ . తోకల రమేష్, అనిల్, అరవింద్, శ్రీకాంత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నార

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ చైర్మన్ గా ఓరుగంటి తిరుపతి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -22(అక్షరం న్యూస్ )**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మండల అధ్యక్షులు నర్మాల సద్గుణా చారి,ప్రధాన కార్యదర్శి కల్వకోట రాజు చారి, స్వర్ణ కార పట్టణ అధ్యక్షులు చింతోజు కిషన్ చారి ల ఆధ్వర్యంలో మండలఅన్ని గ్రామాల సంఘ సభ్యులు ఆలయ నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ గా ఓరగంటి తిరుపతి, వైస్ చైర్మన్ గా సుంకోజు సత్యనారాయణ, కల్వోజు గంగాధర్ చారి, ప్రధాన కార్యదర్శిగా బంట్రోతు విశ్వనాథ చారి, కార్యదర్శిగా దుంపేటి శ్రీనివాసచారి, మంత్రి వెంకటాచారి, సహాయ కార్యదర్శులుగా మెతుకు నరసింహ చారి, మారేపు అశోక్ చారి, కోశాధికారిగా ఓరుగంటి బ్రహ్మాచారి తోపాటు ఆలయ ధర్మకర్తలను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా చేర్మెన్ ఓరుగంటి తిరుపతి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆలయ కమిటీ నూత న చైర్మన్ ఓరుగంటి తిరుపతి తెలిపారుఈ సందర్భంగా డాక్టర్ చింతోజు రాజారామ్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చింతోజు కిషన్, ఓరగంటి తిరుపతి, ఓరగంటి సత్యం, రాంప్రసాద్ చారి , రాజా నందం, నర్సింలు , శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బారిన పడిన పేద కుటుంబానికి బీపీ నాయక్ ఆర్థిక చేయూత..



**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

బోనకల్: స్థానిక మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఇటీవల ప్రమాదానికి గురైన బాదావత్ సైదులు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ప్రమాదంలో సైదులు కంటికి గాయాలవ్వడం, కొంతమేరకు చూపు మందగించడం దురదృష్టకరమని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని, వారి కుటుంబానికి ఐదువేల రూపాయలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తన కంటి చికిత్సకు తప్పకుండా సహకరిస్తామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ సైదా నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, నాయకులు సురేష్, సూర్య, సుమన్, గోపి, తరుణ్, గోపి, ఉపేందర్ తదితర నాయకులు కార్యకర్తలు, యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అధ్వానంగా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ

**రోగులకు వైద్య సహాయం అటుంచితే, పరిసరాలు కంపు కొడుతున్నాయి....**

**ఆసుపత్రి ఆవరణలోనే మందు బాబులు తాగి దొర్లుతున్నారు....**

**రోగాలతో సతమతమవుతూ ఆసుపత్రి ఆవరణలోనే కొట్టు మిట్టాడుతున్న వృద్ధులు...**

**జిల్లా కలెక్టర్ సారు...దృష్టి సారించాలని కోరుతున్న నిరూ పేద ప్రజలు....**





**భద్రాద్రి జిల్లా/కొత్తగూడెం/ జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.22/ అక్షరం న్యూస్**

వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో... కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్వహణ అగమ్య గోచరంగా మారింది. ఆసుపత్రి అభివృద్ధి కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితం అయింది. అనారోగ్య సమస్యలతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇక్కడ వింత అనుభవం ఎదురౌతుంది . ఇక్కడి వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపేదలు ప్రభుత్వ వైద్యం అందక, అందినా మందులు దొరకక నరక యాతన అనుభవిస్తున్నారు. పరిశుభ్రత పై పాఠాలు చెప్పే ప్రభుత్వ అధికారులకు ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు కనబడట్లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.ఆసుపత్రి ఆవరణలో హృదయవిదారక దృశ్యాలు .. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్మించిన "టి"హాబ్ కు రోజు వేల సంఖ్యలో రక్త నమూనాలు వస్తుంటాయి. వాటి సేకరణ సులభతరం చేసేందుకు టి హబ్ కు పక్కన నిర్మించ తలపెట్టిన భవనం సంవత్సరాలుగా అసంపూర్తిగానే ఉండడంతో అది కాస్త మందుబాబులకు అడ్డాగా మారింది. అక్కడ రోజు రాత్రి సమయాల్లో మందుబాబుల సంచారం ఎక్కువగా ఉంటుందని రోగులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థతుల్లో మహిళలు రాత్రి సమయాల్లో ఆసుపత్రికి అటుగా రావాలంటేనే బయపడుతున్నారు. ఇక ఇక్కడ సెక్యూరిటీ కూడా అంతంత మాత్రమేనని వాపోతున్నారు. ఇక ఆసుపత్రి ప్రాంగణంలో రోగాలతో సతమతమవుతూ బాధపడుతున్న వృద్ధులను ఎలాగైనా వదిలించుకోవానే వికృత మనుషులు వారిని అక్కడే వదిలేసి వెళ్లడంతో వారు పడే బాధలు వర్ణాతీతం, వారి పరిస్థితి చూస్తే హ్రుదయం ఉన్నవాళ్లకు చూడ లేని సంఘటనలు ఎన్నో అక్కడ కనిపిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ అటుంచితే రోజు ఇక్కడ విద్యాభ్యాసం కోసం మెడికల్ కళాశాల విద్యార్థినులు, టి హబ్ లో ఎమ్మెల్టి, ఏ ఎన్ఎం తదితర కోర్సులు నేర్చుకునేందుకు విద్యార్థినిలు వస్తుంటారు. వీరి రక్షణ ప్రభుత్వ బాధ్యత కాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కలకత్తా తరహా సంఘటనలు జరిగితే కానీ స్పందించరా అని వాపోతున్నారు. ఇక నైనా జిల్లా కలెక్టర్, వైద్యారోగ్య శాఖ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఆసుపత్రి నీ సందర్శించి ఇక్కడికి వచ్చే రోగులకు మెరుగైన సౌర్యాలు కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.వృద్ధులను రక్షించేందుకు పోలీసులు చొరవ చూపాలి.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో దుర్భర జీవితం గడుపుతున్న వృద్ధులను స్థానిక పోలీసులు రక్షిణించాలని పలువురు కోరుతున్నారు. వారిని వృధ్యాప్యంలో అలా వదిలేసి వెళ్లిన కుటుంభ సభ్యులను వెతికి వారిని అపోతాగించాలని , వారి పూర్తి బాగోగులు కుటుంభ సభ్యులే చూసుకునేలా వారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారి పట్ల దయ చూపాలని పలువురు కోరుతున్నారు.

# దళిత జర్నలిస్ట్ చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే : కూనంనేని

**ప్రతి దళిత జర్నలిస్ట్ హాజరై చైతన్య సదస్సు ను జయప్రదం చేద్దాం ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు : రత్న కుమార్**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ సెప్టెంబర్.22/ అక్షరం న్యూస్**



దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్న కుమార్ పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం చైతన్య సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మొదటి ప్రాధాన్యత కల్పించాలని, అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని, దళిత సీనియర్ జర్నలిస్టులకు నామినేట్ పోస్టులు కల్పించాలని, వివిధ అంశాలపై సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి నెంబర్ రాష్ట్ర నాయకులు నాగ సీతారాములు , సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిర్ పాషా, మాజీ మండల ఎంపీపీ శాంతి, దళిత జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు రత్నకుమార్, జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, చుంచుపల్లి మండల అధ్యక్షులు శేఖర్, జర్నలిస్టులు జంపన్న, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు టెస్ట్

**బుక్స్ కోల్పోయిన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన తుమ్మల యుగంధర్..**





**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫ్లడ్ రిలీఫ్ ఫండ్" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకస్మాత్తుగా వచ్చిన వరదలతో నష్టపోయిన చివరి బాధితుని వరకు ప్రభుత్వ సహాయ సహకారాలతో ఆదుకుంటామని హామీ ఇచ్చారు,రాబోయే రెండేండ్లలో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసి ఖమ్మం పట్టణాన్ని వరద రహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని,వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకునేటందుకు శ్రీ చైతన్య విద్యా సంస్థలు తన వంతు కృషి చేయడం అభినందనీయమని,ఇలాంటి సేవా కార్యక్రమాలకు భవిష్యత్తులో ఏటువంటి సహకారం కావాలన్న తోడుగా వుంటామని అన్నారు.అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో వరదల్లో నష్టపోయిన విద్యా సంస్థల అధ్యాపకులకు, బోధనేతర సిబ్బందికి నిత్యావసర వస్తువులతో పాటు నగదు చెక్కులను అందించారు అంతే కాకుండా వరదల కారణంగా నోటు పుస్తకాలు,టెస్ట్ బుక్స్ కోల్పోయిన విద్యార్థులకు పుస్తకాలు అందించారు..ఆ తరువాత స్థానిక 41 వ డివిజన్లో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో,అల్ సాధ్ సారథ్యంలో వరద బాధిత విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అశ్రీప్,యలనాటి కోటేశ్వరరావు,అల్లే సాయి కిరణ్, నల్లమోతు లక్ష్మణ్,నరుకుల్ల రాధాకృష్ణ, పాలకుర్తి నాగేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన.



**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిఉమ్మడి ఖమ్మంజిల్లాలో సోమ, మంగళ వారాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం ఉదయం 08.00 గంటల నుంచి ఇల్లందు నియోజకవర్గంలోని ఇల్లందు పట్టణం, ఇల్లందు మండలంలోని ముకుందాపురం, మెడికుంట, ఎల్లందుళ్లపాడు, బుగ్గవాగు, బొజ్జాయిగూడెం తదితర గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు నేలకొండపల్లి మార్కెట్ యార్డులో జరిగే నేలకొండపల్లి మార్కెట్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఖమ్మం నగరం ఒకటవ డివిజన్ లోని రైస్ మిల్లు రోడ్డులో, ఉదయం 10.30గంటలకు 59వ డివిజన్ దానవాయిగూడెం రోడ్డు నెంబర్ 8 లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కూసుమంచి మండలంలో నూతన జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే కూసుమంచి జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ అదనపు తరగతులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గ స్థానిక ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు మంత్రి పొంగులేటి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.

# సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరమ్మతులు పూర్తిచేయాలి...

**సాగు నీరు విడుదల చేసి పంటలను కాపాడాలి....తెలంగాణ రైతు సంఘం, సిపిఎం ఆధ్వర్యంలో పాలేరు రిజర్వాయర్ సాగర్ ఎడమ కాలువ గండ్లు వద్ద రైతులు నిరసన ధర్నా.. సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోవడానికి అధికారులు తోపాటు, నలుగురు మంత్రులు బాధ్యత వహించాలి...తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్**






**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

కూసుమంచి:-పాలేరు రిజర్వాయర్ క్రింది భాగంలో సాగర్ ఎడమ కాలువ గండ్లు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరమ్మతులు చేసి రెండు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోకుండా కాపాడాలి అని డిమాండ్ చేస్తూ శనివారం తిరిగి రెండవ సారి గండి ప్రదేశం లో సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ ఆగస్టు 31,సెప్టెంబర్ 1 తేదీల్లో కురిసిన అతి భారీ వర్షాలకు సాగర్ ఎడమ కాలువ గండ్లు పడిన అధికారులు సకాలంలో స్పందించి ఈటి మొత్తం దెబ్బతిన్న విషయం అంచనా వేయకపోవడం వల మరమ్మతులు అలస్యం గా మొదలు పెట్టారు అని అన్నారు, అలస్యం గా పనులు ప్రారంభం చేయడం అంచనా మించి ఈటి పూర్తిగా దెబ్బతిన్ని మరమత్తులు పూర్తి చేయుటకు హడావుడి పనులు చేసి శనివారం సాగర్ జలాలు విడుదల చేయడం తో తిరిగి అక్కడే గండి పడింది అని అన్నారు, జిల్లా ఇంఛార్జి మంత్రి తో సహా జిల్లా మంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు, కనీసం మరమత్తు పనులు మంత్రుల, జిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షణలో జరిపి ఉంటే రెండవ సారి గండి పడకుండా ఉండేందుకు అవకాశం ఉండేది అని అన్నారు, సాగర్ ఆయకట్టు పరిధిలో పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది అని అన్నారు రైతులకు నష్టం జరగకుండా యుద్ధప్రాతిపదికన మర్మమతులు పూర్తి చేయాలి అని అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మరమ్మతులు చేసి సాగు నీరు విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు, అతి భారీ వర్షాల వరదలకు ఖమ్మం జిల్లాలో ఇరవై వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి అని, సాగర్ ఎడమ కాలువ గండ్లు సకాలంలో పూడ్చక పోవడం తో రెండు లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయి వందల కోట్ల రూపాయలు రైతులు పెట్టుబడులు నష్టం వాటిల్లింది అని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు, చింత నిప్పు చలపతిరావు వాసిరెడ్డి ప్రసాద్, గోడవర్తి నాగేశ్వరరావు, ఎస్ కె మీరా, సిపిఎం మండల కార్యదర్శి ఎడవల్లి రమణా రెడ్డి రైతు సంఘం మండల అధ్యక్షులు తోటకూర రాజు కార్యదర్శి బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు,మల్లేల సన్మధరావు,ఊరడి సుదర్శన్ రెడ్డి,ఇటూరి అశోక్ ఏటూకూరి రామారావు ఎర్రబోయిన గోవింద్ రైతులు పాల్గొన్నారు.

## అవినీతీ బ్రాండ్ అంబాసిడర్లు.అవినీతిపై మాట్లాడటం అసమంజసం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /సెప్టెంబర్ -22(అక్షరం న్యూస్ )**

అవినీతీ బ్రాండ్ అంబాసిడర్లు అవినీతి జరిగిందని మాట్లాడటం సిగ్గుచేటని ముస్తాబాద్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు పేర్కొన్నారు.స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పటు చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గడిచిన 10సంవత్సరాలలో ప్రజలకు ఏం చేయని బీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజలకు మంచి జరుగుతుంటే అసూయ పడుతున్నారని,ఏద్దేవా చేశారు. రేషన్ డీలర్ల నియామకాల పలితాలు వెలువడక ముందే అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.ఉద్యమ నాయకుడు కేకే మహేందర్ రెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు , కేకే మహేందర్ రెడ్డి రాజకియ భవిష్యత్ పై బురదజల్లే ప్రయత్నం బీఆర్ఎస్ నేతలు చేస్తున్నారని,అన్నారు బతుకమ్మ చీరలపై భారీగా దోచుకున్నది మీరేనని ...మీరు చేసిన బకాయిలను ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు . స్వంత పార్టీ కార్యకర్తల నుండి పైసలు తీసుకొని సబ్సిడీ ట్రాక్టర్లు ఇచ్చిన విషయం, డబుల్ బెడ్, రైతు బంధు, సిఎంఆర్ఎఫ్ ఇప్పించడంలో మీ చేతివాటం చూపినా విషయం మరిచారా.అని గుర్తు చేశారు. తెరాస ప్రభుత్వంలో అనుకూలమైన అధికారులతో దొంగ పట్టాలు చేసుకొని వందల ఎకరాలను భూకబ్జా లకు పాల్పడ్డారని అన్నారు . ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, ఎన్నారై జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్, నాయకులు ఆరుట్ల మహేష్ కుమార్ రెడ్డి, వుచ్చిడి బాల్ రెడ్డి , యువత అధ్యక్షులు రంజాన్ నరేష్, మిరుదొడ్డి దేవేందర్, కేసు గాని చంద్రమౌళి, హరిబాబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో జిల్లా ఫస్ట్ సాధించిన...

# తల్లాడ యూనివర్సల్ విద్యార్థిని...

**జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన రక్షిత ను అభినందించిన.. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టీ కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా**



**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

సెప్టెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరిగిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో మొదటి బహుమతి సాధించి శభాష్ అనిపించుకున్నాడు స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత అనే విద్యార్థిని. చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన రక్షిత అనే విద్యార్థినికి శనివారం రాత్రి హైదరాబాద్ లోనే చిన్న జేయ స్వామి ఆశ్రమంలో బహుమతి ప్రధానం చేశారు. రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీల్లో తల్లాడ యూనివర్సల్ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్న రక్షిత మొదటి స్థానం సాధించారు. ఆ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ రావడంతో బహుమతి ప్రధానాని శనివారం రాత్రి నిర్వహించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన పాఠశాల విద్యార్థులలో చిత్రలేఖనంలో ఉన్న ప్రావీణ్యతను వెలుగు తీయడం కోసం జరిగిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీల్లో రక్షిత చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రోత్సాహక సన్మానం తీసుకోవడం గమనియం. హైదరాబాదులో శనివారం చిన్న జీయర్ స్వామి ఆశ్రమం ముచ్చింతాల్ లో రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చిన్న జియర్ స్వామి చేతులు మీదుగా బహుమతులు సాధించటం గర్వనీయమని రక్షిత తల్లిదండ్రులు అంటున్నారు. ఈ సందర్భంగా రక్షిత కు ప్రశంసా పత్రంతో పాటు నగదు బహుమతిని చిన్న జీయర్ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర బాధ్యుడు యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా రాష్ట్ర స్థాయి బాధ్యులు పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించిన రక్షితను పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ టీ కె ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ యాకూబ్, మోహన్, రవి, పీఈటి నాగేశ్వరరావు, రమేష్, అరుణ మనిషా, నాగమణి, భద్రకాళి, రోహిణి, బి జాన్ బి, లావణ్య, మణి, శ్రావణి, ఝాన్సీ, సిరి, రమ్య, మరియు వివిధ ఉపాధ్యాయులు అభినందించారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి రూ 10,000 ల ఆర్థిక సాయం...




**ఖమ్మం/ వైరా సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి పై చదువులు నిమిత్తం వైరా కు చెందిన గద్వాల రత్నమాలకు పదివేల రూపాయలను ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపామురళి కృష్ణ చేతులు మీదుగా ఎంకె టవర్స్ నందు ఆదివారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో క్లబ్ నుండి అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేక చదువుకోవాలని ఆకాంక్షతో ఉన్న విద్యార్థులను నిరుపేదల ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ఎల్లవేళలా ఆదుకుంటుందని తెలిపారు. ఇచ్చిన సహాయాన్ని సద్వినియోగం చేసుకోని చదువుకోవాలని గద్వాల రత్నమాలకు సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ దాస్ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి చింతోజు నాగేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యయనం ఆచరణ కు దిక్సూచి సీతారాం ఏచూరి

**ఏచూరి మరణం భారత రాజకీయాలకే తీరని లోటు..**

**వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత**



**ఖమ్మం/వైరా సెప్టెంబర్ 22 (అక్షరంన్యూస్)**

అధ్యయనం ఆచరణకు దిక్సూచి గా సీతారాం ఏచూరి జీవితం భావితరాలకు మార్గదర్శకం అని వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు పారుపల్లి చంద్రశేఖర్ బాబు స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత అన్నారు.ఆదివారం బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో వైరా స్టడీ సర్కిల్ సభ్యులు సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్,సమత మాట్లాడుతూ విద్యార్థి గా జాతీయ స్తాయిలో మొదటి ర్యాంకు సాధించిన ఏచూరి మరణం వరకు అధ్యయనం లో అగ్రశ్రేణి విధ్యార్థిగా నిలిచిన యోధుడు అని అన్నారు అధ్యయనం ఆచరణ మేలవిపు గొప్ప మేధావిగా ఏచూరి ని నిలిపింది అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ కి సైతం భయపడని వ్యక్తి ఏచూరి అని అన్నారు.పేదలు, ప్రజాస్వామిక వాదులకు ప్రభుత్వ విధానాలు ఉపయోగపడాలని నిరంతరం పాటుపడిన వ్యక్తి అని చెప్పారు.ఎస్ఎఫ్ఐ నుంచి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా దశాబ్దాలపాటు ఆయన ప్రజల కోసమే పనిచేశారని వివరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు,సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు నారికొండ అమరేంద్ర వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తకొండకు ఎమ్మెల్సీ కోదండరాం రాక

**హనుమకొండ/భీమదేవరపల్లి/సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్):**



తెలంగాణ ఉద్యమ సారథి, ఎమ్మెల్సీ ఆచార్య కోదండరాం నేడు ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ వీరభద్రస్వామి దర్శనానికి వస్తున్నట్లు మండల జేఏసీ ఛైర్మన్ డ్యాగల సారయ్య తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆదివారం ఎమ్మెల్సీ కోదండరాం పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఇనుపరాతి గుట్టల పరిరక్షణ యాత్ర సందర్భంగా వీరభద్రస్వామి దేవాలయానికి వచ్చి స్వరాష్ట్ర నెరవేరాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్న ఎమ్మెల్సీకి ఉద్యమకారులు ఘనస్వాగతం పలకాలని కోరారు.హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఉద్యమకారులు పెద్దసంఖ్యలో కొత్తకొండకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట నియోజకవర్గ ఛైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, కోలా వీరన్న యాదవ్, నియోజకవర్గ కో కన్వీనర్లు చెప్యాల ప్రభాకర్, చెప్యాల ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# గొడవలు వద్దు - రాజీలు ముద్దు...

**మెగా లోక్ అదాలత్ ని వినియోగించుకోండి... బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి...**

**మహబూబాబాద్/బయ్యారం/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్...**



ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా మహబూబాబాద్ జిల్లా కోర్టులో ఈ నెల 23 నుండి 28 వరకు జరిగే మెగా లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలని బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న కేసులలో ఇరువర్గాల వారు రాజీకి వస్తే ఈ మెగా లోక్ ఆదాలత్ లో రాజీ చేసి కేసులు మూసేస్తారని సూచించారు. గొడవలు వద్దు రాజీలు ముద్దని, వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయాని, ఇంతటితో రాజీ పడదామని నిర్ణయించుకుంటే ఎప్పటికీ వివాదాలు ఉండవని ఇప్పటికైనా వివాదాలు కావాలో రాజీలు కావాలో మీరే తేల్చుకోండని తెలిపారు. యాక్సిడెంట్,కొట్టుకున్న, చీటింగ్ కేసుల, వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగ తనాలా కేసులు మరియు ఇతర రాజీ పడాలనుకునే వారు ఈ మెగా లోక్ ఆదాలత్ లో కాంప్రమైజ్ అయ్యేవారు మరియు కేసులున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దీనికోసం ఇరువర్గాలు తమ యొక్క ఆధార్ కార్డుని కోర్ట్ కు తీసుకురావాలని తెలిపారు. పూర్తి వివరాలకై తమ సిబ్బంది వీరన్న 9866016713, రాజు 9392311833 సంప్రదించగలరని తెలిపారు.

# 2024 భారత జీడీపీ వృద్ధి అంచనాలను పెంచిన మూడీస్




దిల్లీ: భారత ఆర్థిక వృద్ధి అంచనాలను ప్రముఖ అంతర్జాతీయ రేటింగ్స్ సంస్థ మూడీస్ పెంచింది. గతంలో 6.1 శాతంగా ఉన్న అంచనాను తాజాగా 6.8 శాతానికి సవరించింది. 2023లో ఆర్థిక గణాంకాలు ఊహించిన దానికన్నా బలంగా ఉండడమే దీనికి కారణమని పేర్కొంది. అలాగే అంతర్జాతీయంగా ఉన్న సవాళ్ల ప్రభావమూ క్రమంగా క్షీణిస్తున్నట్లు వెల్లడించింది. భారత వాస్తవిక జీడీపీలో వార్షిక ప్రాతిపదికన 2023 కేలండర్ ఏడాది చివరి మూడు నెలల్లో 8.4 శాతం వృద్ధి నమోదైంది. ఫలితంగా గత ఏడాది మొత్తం వృద్ధిరేటు 7.7 శాతానికి చేరింది. ప్రభుత్వ మూలధన వ్యయం, తయారీ కార్యకలాపాలు పుంజుకోవటం 2023 ఆర్థిక వృద్ధికి దన్నుగా నిలిచినట్లు మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తెలిపింది. జీ20 దేశాల్లో అత్యంత వేగవంతమైన వృద్ధి నమోదు చేస్తున్న దేశంగా భారత్ కొనసాగుతోందని చెప్పింది. 2025లో జీడీపీ వృద్ధి అంచనాలను 6.4 శాతంగా పేర్కొంది.

సెప్టెంబరు, డిసెంబర్ త్రైమాసికంలో నమోదైన బలమైన ఆర్థిక వృద్ధి జోరు మార్చితో ముగియనున్న మూడు నెలల వ్యవధిలోనూ కొనసాగుతోందని మూడీస్ తెలిపింది. బలమైన జీఎస్‌టీ వసూళ్లు, వాహన విక్రయాలు పుంజుకోవటం, రుణ మంజూరులో రెండంకెల వృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ పటిష్ఠంగా ఉన్నట్లు సూచిస్తున్నాయని తెలిపింది. తయారీ, సేవల కార్యకలాపాల విస్తరణ సరఫరా దిశగా ఉన్న సానుకూలతలను తెలియజేస్తున్నాయని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కూడా ఇవే విధానాలు కొనసాగుతాయని విశ్వాసం వ్యక్తం చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి ఇలాగే కొనసాగిస్తారని పేర్కొంది. భారత్ సహా వివిధ దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భౌగోళిక రాజకీయాలు రాబోయే కొన్నేళ్ల పాటు అంతర్జాతీయ వాణిజ్యం, మూలధన ప్రవాహం, వలసల వంటి అంశాలను ప్రభావితం చేస్తాయని మూడీస్ తెలిపింది. పలు దేశాల అంతర్గత పరిశ్రమ, వ్యాపార పాలసీలు విదేశాంగ విధానాలతో ముడిపడి ఉన్నాయని గుర్తుచేసింది.

# బిజినెస్

## మోదీపై జెమిని సమాధానం.. సారీ చెప్పిన గూగుల్




ప్రధాని నరేంద్రమోదీ గురించి గూగుల్‌కు చెందిన ఏఐ ప్లాట్‌ఫామ్ జెమినిఇచ్చిన సమాధానం వివాదానికి దారి తీసింది. దీనిపై తాజాగా గూగుల్ క్షమాపణ చెప్పింది. అంతేకాకుండా తమ ప్లాట్‌ఫామ్‌ను 'నమ్మదగినది కాదు' అని పేర్కొంది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఓ ఆంగ్ల పత్రికకు తెలియజేశారు. గూగుల్ ప్రారంభించిన జెమిని పక్షపాత ధోరణితో వ్యవహరిస్తోందంటూ ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా ప్రధాని మోదీ, ట్రంప్, జెలెన్ స్కీ విషయంలో ఒకే తరహా ప్రశ్నకు.. వేర్వేరుగా సమాధానం ఇచ్చింది. మోదీ విషయంలో ఒక రకంగా సమాధానం ఇచ్చిన జెమిని.. మిగిలిన ఇద్దరి విషయంలో సమాధానం దాటవేసింది. దీంతో ఈ వ్యవహారం సోషల్‌మీడియాలో వైరల్ అవ్వడంతో కేంద్రం తీవ్రంగా స్పందించింది. గూగుల్‌కు నోటీసులిచ్చింది. దీనిపై గూగుల్ తన స్పందనగా క్షమాపణలు చెప్తూ.. తమ ప్లాట్‌ఫామ్‌ను నమ్మదగినది కాదని పేర్కొందని రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. మరోవైపు దేశంలో పరీక్షల దశలో, శిక్షణలో ఉన్న ఏఐ ఉత్పత్తులను లాంఛ్ చేయాలంటే సంబంధిత ఏఐ ప్లాట్‌ఫామ్స్ ముందస్తు అనుమతి తీసుకోవాలంటూ కేంద్రం అడ్వైజరీ జారీ చేసింది.

దీనిపై గందరగోళం నెలకొంది. దీనిపై రాజీవ్ చంద్రశేఖర్ స్పష్టతనిచ్చారు. ఈ విషయంలో స్టార్టప్‌లకు మినహాయింపు ఇచ్చారు. కేవలం బిగ్ టెక్ కంపెనీలకే ఈ నిబంధన వర్తిస్తుందన్నారు. పైగా పరీక్షల దశలో ఉన్న వాటికేనని పేర్కొంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# అనంత్-రాధిక హస్తాక్షర్.. ఆకట్టుకున్న నీతా నాట్యం



ముంబయి: అనంత్ అంబానీ-రాధికా మర్చంట్ ప్రీవెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం సాయంత్రం 'హస్తాక్షర్'(సంతకం) తో వాటికి ముగింపు పలికారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులు సంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమన్నారు. హస్తాక్షర్ వేడుకలో భాగంగా సోదరి ఈశా అంబానీ, వదిన శ్లోకామెహతా.. అనంత్‌ను వేదికవద్దకు తీసుకువచ్చారు. ఆ తర్వాత అంబానీ కుటుంబమంతా రాధిక రాక కోసం ఎదురుచూసింది. 'కభీకుషీ కభీఘమ్'లోని పాట పాడుతూ ఆమె ఎంట్రీ ఇచ్చారు. ఆ సమయంలో ముకేశ్, నీతా అమితానందంతో కనిపించారు. తర్వాత అనంత్-రాధిక ఒక పండితుడి సమక్షంలో సంతకాలు చేశారు. ఇదిలా ఉంటే.. చివరి రోజు నీతా అంబానీ 'విశ్వంభరి స్తుతి' పేరిట చేసిన నృత్య ప్రదర్శన అతిథులను అలరించింది. కాబోయే భార్యాభర్తలకు అమ్మవారి ఆశీస్సులను కోరుతూ ఆ నాట్యం చేశారు. మనవరాళ్లు ఆదియా శక్తి, వేదకు అంకితం చేశారు. కాగా.. గుజరాత్‌లోని జామ్ నగర్‌లో మూడురోజుల పాటు జరిగిన ప్రీవెడ్డింగ్ వేడుకల్లో వెయ్యిమంది దేశీయ, అంతర్జాతీయ స్థాయి ప్రముఖులు పాల్గొన్నారు. హాలీవుడ్ పాప్ గాయని రిహన్నా..తదితరులు ప్రదర్శనలు ఇచ్చారు.



# బీర్బల్ సమయస్ఫూర్తి!

ఒక రోజు అక్బర్ చక్రవర్తి తన ఏకాంత మందిరంలో సేద తీరుతున్నాడు. ఎందుకో పాదుషాకు ఒకింత అసహనంగా చిరాగ్గా అనిపించింది. తనకు కాస్త సాంత్వన కావాలనిపించింది. చక్రవర్తికి వెంటనే బీర్బల్ గుర్తుకు వచ్చాడు. అక్బర్‌కు అలసటగా అనిపించిన అనేక సందర్భాల్లో బీర్బల్ తన హాస్యచతురత, సమయస్ఫూర్తి, తెలివితేటలతో అలరించేవాడు. అందుకే ఇప్పుడు కూడా బీర్బల్‌ను పిలిపించాల్సిందిగా భటులను ఆజ్ఞాపించాడు. చక్రవర్తి ఆదేశం మేరకు వెంటనే బీర్బల్ హాజరయ్యాడు. అనేక విషయాల గురించి అతనితో చర్చించిన తర్వాత అక్బర్ మదిలో ఓ ఆలోచన మెదిలింది. పనిలో పనిగా బీర్బల్ తెలివితేటలకు ఎప్పటిలాగే మరోసారి పరీక్ష పెట్టాలను కున్నాడు. ఆ ఆలోచన వచ్చిన మరుక్షణం 'బీర్బల్.. నీకు వెయ్యి వరహాలు ఇస్తాను... చక్రవర్తినైన నన్ను వెంటనే ఈ గది నుంచి బయటకు పంపగలవా?' అని ప్రశ్నించాడు. 'జహాపనా.. అపచారం.. అపచారం.. మీరు మా చక్రవర్తులు. మిమ్మల్ని గది నుంచి బయటకు పంపలేను.. కానీ ఒకసారి మీరు బయటకు వెళితే మాత్రం కొన్ని క్షణాల్లోనే తిరిగి మిమ్మల్ని లోపలకు తీసుకురాగలను' అన్నాడు. ఆ సమాధానం అక్బర్‌కు చాలా విచిత్రంగా అనిపించింది. బీర్బల్ ఓడిపోయాడు. గెలుపు తనదే అనుకున్నాడు. 'సరే నేను బయటకు వెళ్తాను. ఎలా లోపలకు తీసుకురాగలవో చూస్తాను' అంటూ గదిలోంచి బయటకు వెళ్లాడు. అలా బయటకు వెళ్లిన అక్బర్‌ను ఎంతసేపటికీ లోపలకు పిలవలేదు బీర్బల్. ముందు తాను అడిగినట్లుగానే బీర్బల్ తనను తెలివిగా బయటకు పంపించాడనే విషయం అప్పటికికానీ అక్బర్‌కు అర్థం కాలేదు. బీర్బల్ తెలివితేటలను అభినందిస్తూ.. వెయ్యివరహాలతో పాటు మరెన్నో కానుకలిచ్చి సత్కరించాడు అక్బర్.

# చింతపండు ఐస్‌క్రీం తిన్నారా!



తియ్యని చాక్లెట్- కాస్త పుల్లగానూ వస్తే... చల్లని ఐస్‌క్రీంలో తీపీపులుపూ కలగలిసిపోతే... కమ్మటి జెల్లీ- పుల్లటి రుచిలోనూ ఉంటే... అబ్బ తినకముందే నోట్లో నీళ్లూరిపోవూ...ఇదిగో, అందుకే వచ్చాయి రకరకాల చింతపండు చాక్లెట్లూ ఐస్‌క్రీమ్స్‌లాంటివెన్నో! చింటూ తాతయ్య దగ్గరికి పరుగున వచ్చి ఒక చాక్లెట్ చేతిలో పెట్టాడు. 'నాకెందుకు చాక్లెట్'... అంటూనే దానిమీదున్న పేరు చూసిన తాతయ్య- 'అరెరె చింతపండు చాక్లెట్టా' అంటూ చటుక్కున నోట్లో పెట్టుకున్నాడు. 'భలేగా ఉందే. నా చిన్నప్పుడు చింతపండులో కొంచెం ఉప్పూ, కొంచెం కారమూ కలిపి, పుల్లకు గుచ్చి చప్పరించేవాళ్లం. ఇప్పుడదే రుచితో చాక్లెట్లూ వచ్చాయే' అంటూ ఒకింత ఆశ్చర్యపోయాడు. కానీ అసలు విషయం ఏమిటంటే... ఒక్క చాక్లెట్లేంటీ, రకరకాల స్నాక్సుల్లోనూ చింతపండు కలిసిపోయి సరికొత్త రుచుల్ని అందిస్తోంది.

నిజానికి ఇతర పండ్ల మాదిరే చింతపండుతో కూడా మనకు చాలా లాభాలే ఉన్నాయి. పీచు, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్-బి, విటమిన్-సిలతో ఉండే చింతపండు- జీర్ణక్రియను మెరుగుపరచడం లోనూ, రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ ఎంతో మేలు చేస్తుందట. అందుకే మన ఆహారంలో భాగంగా ఉంటుందిది. ఇటు ఉపయోగంతో పాటు అటు కమ్మనీ పుల్లనీ రుచులతో ఉండే చింతపండును ఇంకాస్త సరికొత్త రుచుల్లో చూపితే ఎలా ఉంటుంది అనుకున్నారో లేదంటే పాతతరం అనుభవించిన చిన్న చిన్న సంతోషాల్ని కొత్తతరానికీ పరిచయం చేయాలను కున్నారో... కారణం ఏదైనాగానీ ఎన్నో వెరైటీల్లోనూ చింతపండు రుచిని తీసుకొచ్చారు. ఇదివరకూ చక్కెర, చింతపండుగుజ్జుతో ఉండే ఇమ్లీ పాప్‌లాంటిదే దొరికితే- ఇప్పుడు తీపీపులుపూ రుచులతో చాక్లెట్లూ, జెల్లీలూ, క్యాండీలూ, కుకీలూ, ఐస్‌క్రీమ్సూ వస్తున్నాయి. ఎన్ని రకాలో...తియ్యగా ఉండే థాయిలాండ్ చింతకాయల్నీ కాస్త పుల్లగా ఉండే మామూలు చింతకాయల్నీ ఉపయోగిస్తూనే వీటన్నింటినీ తయారుచేస్తున్నారట. కొబ్బరిపాలూ, చింతపండును కలిపి 'టామరిండ్ కోకోనట్ మిల్క్ చాక్లెట్'... బెల్లం, ఖర్జూరాలూ, చింత పండు గుజ్జుతో... టామరిండ్ ఫ్రూట్ కట్లీ, జెల్లీలూ, ఫ్రూట్ రోల్స్ చేస్తున్నారు. ఇంకా అరటికాయ, చింతపండుగుజ్జు, కారం, ఉప్పు కలిపి టామరిండ్ బైట్స్, అరటికాయ టామరిండ్ చిప్స్ లాంటివాటినీ మార్కెట్లోకి తెచ్చారు. ఇవే కాదు... చల్లచల్లని ఐస్‌క్రీం- పుల్లని రుచినీ ఇచ్చేలా ఇమ్లీ లిక్క్, ఐస్‌క్యాండీస్, ఇమ్లీ ఐస్‌క్రీమ్సూ వచ్చాయి. వీటితో పాటు టామరిండ్ తేనె, సాసుల్లాంటివీ ఉన్నాయండోయ్. ఎప్పుడూ ఒకేరకమైన రుచులతో బోర్ కొట్టేస్తుంటే... కట్టామీఠా రుచుల్లో దొరుకుతున్న ఈ చింతపండు పదార్థాల్నీ ఓసారి తిని చూడండి. పిల్లలకేమో కొత్తరుచుల్ని అందిస్తే... పెద్దవాళ్లకేమో చిన్ననాటి తీపి అనుభూతుల్ని గుర్తుకు తెస్తాయి మరి!



# కాజల్ బ్యూటీ సీక్రెట్ పప్పు అన్నమా?

చందమామ కాజల్ అగర్వాల్ బ్యూటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు పెళ్లి చేసుకుని ఓ బిడ్డకు తల్లైనా! అదే బ్యూటీతో ఆకట్టుకుంటుంది. నవ నాయికలా అవకాశాలు అందుకోవడంలోనూ దూకుడు చూపిస్తుంది. యూత్ లో క్రేజీ భామగా దూసుకుపోతుంది. మరి ఈ బ్యూటీ వెనుక సీక్రెట్ ఏంటి? అందరా జిమ్ కి వెళ్లడం..24 గంటలు నీళ్లు తాగడం! మితంగా తినడం వంటివి అనుకుంటే తప్పులో కాలేసినట్లే. కాజల్ బ్యూటీ లెక్క ఇక్కడ వేరే ఉంది.ఉదయాన్ని చిన్న పాటి ఎక్సరసైజులు ముగించిన తర్వాత ఉడకబెట్టిన గుడ్డు తింటుందిట. దాంతో పాటు ఒకొ జొన్న రొట్టె కర్రీతో పాటు తీసుకుంటుందిట. ఇక మధ్నాహ్నాం లంచ్ లో...రాత్రి డిన్నర్ లో కచ్చితంగా పప్పు ఉండాల్సిందేనట. రెండు పూటలు రైస్ తప్పకుండా పప్పుతోనే తింటుందిట. ఇంట్లో ఉన్నా..సినిమా సెట్స్ లో ఉన్నా? ఆ రెండు పూటలు పప్పు ఉండాలని ముందే చెబుతుందిట. పప్పు చాలా ఇష్టంగా తింటుందిట.సాయత్రం పూట శాండ్ విచ్ తింటుందిట. కానీ నాన్ వెజ్ మాత్రం ముట్టుకోదట. దాని వాసన కూడా పడదంట. పూర్తిగా శాఖాహారిని అంటోంది. అప్పుడప్పుడు అన్నంలోకి రాజ్మా చావల్ తీసుకుంటుందిట. పన్నీరు కూడా ఎంతో ఇష్టంగా తింటుందిట.దీని వల్ల ప్యాట్ ఫామ్ అవుతుందని తెలిసినా తింటుందిట. అలాగే ప్రతీ రోజు ప్రోటీన్ షేక్స్..కొబ్బరి నీళ్లు తాగుతుంటా. చీట్ మీల్ డే రోజు మాత్రం అమ్మ చేసే పరోటాలు కనీసం పదైనా లాంగించాల్సిందే అంటోంది.అలాగే అమ్మడు మంచి మ్యూజిక్ ప్రియురాలు అట. ఇళయరాజా పాటలు ఎక్కువగా వింటుందిట. మణిరత్నం సినిమాలు అప్పుడప్పుడు చూస్తుందిట. పుస్తకాలు కూడా బాగానే చదువుతుందిట. రీడింగ్ హ్యాబిట్ చిన్నప్పటి నుంచి ఉందిట.ఆయన్ రౌండ్ రాసిన ఫౌంటెన్ హెడ్ పుస్తకం ఎంతో ఇష్టంగా చదువుతుందిట. ఇక అమ్మడు నటిగా ఎంత బిజీగా ఉందో చెప్పాల్సిన పనిలేదు. తెలుగులో మూడు సినిమాలు చేస్తోంది. అలాగే ఇండియన్ -2లోనూ నటిస్తోన్న సంగతి తెలిసిందే.

# హనుమాన్ నిర్మాత..
# రాబోయే ప్రాజెక్టులు గట్టిగానే..



తెలుగు సినిమా పరిశ్రమలో ఈ సంవత్సరం 'హనుమాన్' అద్భుత విజయాన్ని సాధించింది. సంక్రాంతి భరిలో పోటీగా వచ్చిన ఈ సినిమా రిస్క్ లోనే బిగ్ జాక్ పాట్ చూపించింది. దేశవ్యాప్తంగా డైరెక్టర్ నిర్మాత వర్క్ ను ప్రేక్షకులు మెచ్చుకున్నారు. ఇక ఈ చిత్ర నిర్మాత నిరంజన్ రెడ్డి ఈ విజయంతో మంచి లాభాలు పొందారు. ఇప్పుడు ఆయన సూపర్ స్పీడులో కొనసాగుతూ వరుస సినిమాలను లైన్లో పెడుతున్నారు.మొన్నటివరకు ఒక లెక్క ఇప్పుడు మరొక లెక్క అనేలా ఆయన సినిమాలు రాబోతున్నట్లు తెలుస్తోంది. కొత్త వారితో సినిమాలు చేస్తూనే మరోవైపు టాలెంటెడ్ దర్శకులకు కూడా అవకాశాలు ఇస్తున్నారు. నిరంజన్ రెడ్డి తన తదుపరి చిత్రంలో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాకి రోహిత్ అనే కొత్త దర్శకుడు దర్శకత్వం వహించబోతున్నారు.ఇది సాయి ధరమ్ తేజ్ కెరీర్లో అత్యంత భారీ బడ్జెట్ సినిమా అవుతుందని సమాచారం. ఈ చిత్రం వచ్చే ఏడాది పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానుందట. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. ఇక త్వరలోనే అఫీషియల్ క్లారిటీ తో సినిమాను స్టార్ట్ చేయనున్నారు.నిరంజన్ రెడ్డి మరో ప్రాజెక్ట్ను నితిన్తో చేస్తున్నాడు. ఈ సినిమాను 'మనం' ఫేమ్ విక్రమ్ కుమార్ డైరెక్ట్ చేయనున్నారు. ఈ ప్రాజెక్ట్ బడ్జెట్ సుమారు 80 కోట్లు ఉండనుందట. నితిన్ ప్రస్తుతం తన ప్రస్తుత ప్రాజెక్ట్లను పూర్తిచేసిన తర్వాత ఈ చిత్రం సెట్స్ మీదకు వెళ్లనుంది. అతని కెరీర్ లో కూడా ఇది బిగ్ బడ్జెట్ మూవీ కానుంది. అలాగే నిరంజన్ రెడ్డి 'నా సామి రంగ' ఫేమ్ విజయ్ బిన్నితో కూడా పాన్-ఇండియన్ చిత్రం కోసం చర్చలు జరుపుతున్నారు.ఈ ప్రాజెక్ట్లో నాగార్జున ప్రధాన హీరోగా చేయవచ్చు అని ఊహాగానాలు ఉన్నాయి. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉంది. నిరంజన్ రెడ్డి యువ నటులు నాగ చైతన్య మరియు వరుణ్ తేజ్లకు కూడా అడ్వాన్సులు చెల్లించారు. అతని ప్రొడక్షన్ హౌస్ 'ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్' కొన్ని భారీ బడ్జెట్ ప్రాజెక్ట్లను లైన్లో పెట్టింది. ఈ ప్రొడక్షన్ హౌస్ రాబోయే రోజుల్లో మరిన్ని బ్లాక్బస్టర్ సినిమాలను అందిస్తుందని అంచనా వేస్తున్నారు. నిరంజన్ రెడ్డి ప్రస్తుతం నిర్మాతగా తన కెరీర్ను మరింత శక్తివంతంగా మార్చుకుంటున్నారు. తన సమర్పణలో వచ్చే సినిమాలు తెలుగు చిత్ర పరిశ్రమలో ఒక కొత్త ట్రెండ్ క్రియేట్ చేయాలి అనేలా అడుగులు వేస్తున్నారు. మరి ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాయో చూడాలి.

# ప్రభాస్ చేస్తున్న సినిమాలన్నింటికీ పూర్తి భిన్నం మారుతి మూవీ!



పాన్ ఇండియా స్టార్ గా మారిన తర్వాత ప్రభాస్ చేస్తున్న సినిమాలు అన్నీ పెద్ద బడ్జెట్ సినిమాలే. అన్నీ వందల కోట్ల బడ్జెట్ తో రూపొందిస్తున్న సినిమాలే అయినా అనూహ్యంగా ప్రభాస్ మారుతి దర్శకత్వంలో ఒక చిన్న బడ్జెట్ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాకి సంబంధించి ఎలాంటి వివరాలు బయటకు రాకుండా చాలా జాగ్రత్తగా పడుతున్నారు మేకర్స్.ఇప్పటివరకు అఫీషియల్ గా అనౌన్స్ కూడా చేయని ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్త వచ్చినా అది నిజమో కాదో ఎవరు ఖరారు చేయలేని పరిస్థితి. అయితే టాలీవుడ్ వర్గాల్లో జరుగుతున్న ప్రచారం మేరకు ఈ సినిమా ఇప్పటికే రెండు షెడ్యూల్స్ షూటింగ్ కూడా పూర్తి చేస్తుంది.అనుకున్నవి అనుకున్నట్లు జరిగితే 2023 దసరా కానుకగా ఈ సినిమాని రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా మూడో షెడ్యూల్ కూడా ఈ నెల 27 నుంచి స్టార్ట్ చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు ప్రభాస్ ఈ సినిమా ఒకే షెడ్యూల్ షూటింగ్ లో పాల్గొన్నారు. ఆ ఫోటోలు కూడా బయటకు రాకుండా చాలా జాగ్రత్తగా పడింది సినిమా యూనిట్. తాజాగా ఉన్న సమాచారం మేరకు ఈ మూడో షెడ్యూల్ ఒక యాక్షన్ సీక్వెన్స్ కూడా చేస్తున్నారని ఈ సీక్వెన్స్ లో మాళవిక మోహనన్ కూడా పాల్గొనే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ సినిమాలో మాళవిక మోహన్ సహా మరో ఇద్దరు హీరోయిన్లు నటిస్తున్నారు. రెండో హీరోయిన్ పేరు నిధి అగర్వాల్ అంటున్నా మూడో హీరోయిన్ గా ఎవరుంటారు అనే విషయం మీద క్లారిటీ లేదు.హారర్ కామెడీ జోనర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాకి సంబంధించి తాజాగా ఈ సినిమాకు సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్న కార్తీక్ పలని ఒక అప్డేట్ ఇచ్చారు. విజయ్ వారసుడు సినిమాకి కూడా సినిమాటోగ్రాఫర్ గా పని చేసిన కార్తీక్ పలని ఆ సినిమా ప్రమోషన్స్ లో ప్రభాస్ సినిమా గురించి అసలు విషయం బయట పెట్టాడు.నిజంగానే ప్రచారం జరుగుతున్నట్లుగా ఇది ఒక ఫన్ ఫిలిం అని కార్తీక్ చెప్పుకొచ్చాడు. సినిమా ఏ మాత్రం హెవీగా అనిపించదని ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలన్నింటికీ పూర్తి భిన్నంగా ఉంటుందని కార్తీక్ వాళ్ళని చెప్పుకొచ్చాడు.



# దెబ్బకి మెంటల్ ఎక్కిపోవాలి!

నేషనల్ క్రష్ రష్మిక మందన్న క్రేజ్ మామూలుగా లేదిప్పుడు. పాన్ ఇండియా లో అమ్మడు వెలిగిపోతుంది
నేషనల్ క్రష్ రష్మిక మందన్న క్రేజ్ మామూలుగా లేదిప్పుడు. పాన్ ఇండియా లో అమ్మడు వెలిగిపోతుంది. పుష్ప-2 తర్వాత అమ్మడు ఇంకే స్థాయికి చేరిపోతుందో? అన్న అంచనాలున్నాయి. ఇప్పటికే లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు కూడా సైన్ చేస్తోంది. అటు హీరోయిన్ గా..ఇటు ఉమెన్ సెంట్రిక్ చిత్రాలతో వెలిగిపోతుంది. బాలీవుడ్ లోనూ మంచి అవకాశాలు వస్తున్నాయి. యానిమల్ క్రేజ్ తో బడా నిర్మాణ సంస్థలే అమ్మడి కోసం వెయిట్ చేస్తున్నాయి. మోడ్రన్ లక్ష్మీదేవి 'పద్మ' అయినా రష్మిక మాత్రం టాలీవుడ్ ని వదలడం లేదు. బాలీవుడ్ కి వెళ్లినా మనసంతా టాలీవుడ్ పైనే కనిపిస్తుంది. పిలిస్తే పరిగెట్టుకుని సినిమా వేడుకల్లో పాల్గొంటుంది. అందులోనూ విజయ్ దేవరకొండ తమ్ముడు సినిమాల కోసమైతే అన్న దగ్గర లేకపోయినా రష్మిక మాత్రం అన్నీ తానై అన్నంతగా వ్యవరిస్తుంది. రష్మిక క్రేజ్ తోనే ఆనంద్ దేవరకొండ సినిమాలు మార్కెట్ లోకి వెళ్లిపోతున్నాయి. గం గం గణేషా ప్రీ రిలీజ్ వేడుకలో కూడా పాల్గొన్న సంగతి తెలిసిందే.ఆసక్తికర చర్చ ఈ సందర్భంగా అమ్మడు బేబి డైరెక్టర్ సాయి రాజేష్ తో పనిచేయాలని ఉంది అన్న ఆసక్తిని వెల్లడించింది. తాను పనిచేయాలనుకుంటోన్న దర్శకుల్లో సాయి రాజేష్ కూడా ఒకరు అని తెలిపింది. అయితే ఆ పాత్ర చాలా యూనిక్ గా ఉండాలన్నారు. ఓ మెంటల్ క్యారెక్టర్ లా తన పాత్ర ని రాజేష్ డిజైన్ చేయాలన్నారు. అంటే రష్మిక అతడి డైరెక్షన్ లో ఎంత రఫ్ రోల్ పోషించాలనుకుంటోందో అర్దం చేసుకోవచ్చు.

# గేమ్ ఛేంజర్.. ఇప్పుడు మరో సమస్య!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ అప్పుడెప్పుడో మూడేళ్ల క్రితం మొదలైంది. కానీ ఇప్పటి వరకు పూర్తి కాలేదు. రిలీజ్ డేట్ కూడా ఖరారు చేసుకోలేదు. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తుండగా.. శ్రీకాంత్, ఎస్ జే సూర్య తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గతంలో ఈ సినిమా సెప్టెంబర్ లో రిలీజ్ అవుతుందని నిర్మాత దిల్ రాజు చెప్పగా.. ఇప్పటి వరకు ఎలాంటి అప్డేట్ రాలేదు. తాజాగా గేమ్ ఛేంజర్ అప్డేట్, రిలీజ్ డేట్ గురించి తనను అడగొద్దని దిల్ రాజు తెలిపారు. సినిమాకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే అధికారం శంకర్ కు మాత్రమే ఉందని చెప్పారు. ఆయనే రిలీజ్ డేట్ తోపాటు ప్రమోషన్ల గురించి చెబుతున్నారని అన్నారు. ఇటీవల చెన్నైలో గేమ్ ఛేంజర్ మూవీ సెప్టెంబర్ లేదా అక్టోబర్ చివర్లో రిలీజ్ అవుతుందని చెప్పారు. తాను ఫస్ట్ టైమ్ పొలిటికల్ థ్రిల్లర్ చేస్తున్నానని, మొత్తం ఐదు భాషల్లో ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిపారు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్ గురించి నెట్టింట తెగ చర్చ నడుస్తోంది. సెప్టెంబర్ లో పవన్ కళ్యాణ్ ఓజీ, అక్టోబర్ లో దసరా కానుకగా జూనియర్ ఎన్టీఆర్ దేవర విడుదల కానున్నాయి. దీంతో గేమ్ ఛేంజర్.. అక్టోబర్ చివర్లో దీపావళి పండుగ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ వెట్టియాన్ (తెలుగులో వేటగాడు) మూవీ కూడా అప్పుడే రిలీజ్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. టీజీ జ్ఞాన్ వేల్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా.. దీపావళి స్పెషల్ గా విడుదల తేదీ లాక్ చేసుకున్నట్లు సమాచారం. అలా అయితే గేమ్ ఛేంజర్ కు గట్టి పోటీ ఎదురవుతుంది. %యాశ్రీంశీ =ఘుం% - చక్రాసన భంగిమతో హడలెత్తించిన బెబో వెట్టియాన్ డేట్ ఫిక్స్ అయితే.. గేమ్ ఛేంజర్ మూవీని రామ్ చరణ్ చెప్పినట్లే అక్టోబరు చివర్లో రిలీజ్ చేస్తారో లేక డిసెంబర్ కు మళ్లీ పోస్ట్ పోన్ చేస్తారో అనేది వేచి చూడాలి. ఈ సినిమా తర్వాత చరణ్.. %=జ%16 సెట్స్ లో అడుగుపెట్టనున్నారు. ఇటీవల ఈ మూవీ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో రూరల్ కుర్రాడిగా చరణ్ కనిపించనున్నారు. ఆ తర్వాత సుకుమార్ తో మరో చిత్రం చేయనున్నారు. మరి రామ్ చరణ్ వరుస చిత్రాలు ఎలా ఆకట్టుకుంటాయో చూడాలి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ...

- ఎమ్మెల్యే పట్లోళ్ల.సంజీవ రెడ్డి



**మెదక్ బ్యూరో, నారాయణఖేడ్, సెప్టెంబర్ 22(అక్షరం న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని శంకరంపేట్ మండల పరిధిలోని బూరుగుపల్లి తండ కి చెందిన యం. శ్రీనుకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల.సంజీవ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పెరిమల్ గౌడ్,సాయి రెడ్డి,రాజు నాయక్,అంజి రెడ్డి, లాల్య నాయక్, గుండు పాటిల్ మాజీ సర్పంచ్ లు,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే కుమారుని జన్మదిన వేడుకలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్- మనాలి దంపతుల కుమారుడు నిదిష్ ఠాకూర్ పుట్టినరోజు ఆదివారం సందర్భంగా పలువురు మంత్రులు, శాసనసభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో నిదిష్ ఠాకూర్ కు స్వీట్లు తినిపించి, పుట్టిన రోజు సందర్భంగా దీవెనలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి, ధర్మపురి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారితో పాటు పలువురు శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని దీవించారు.

# 25వ డివిజన్ రోడ్ల అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం. న్యూస్ :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ పరిధిలో ఎంతోకాలంగా పెండింగ్లో ఉంటున్న రోడ్లను అభివృద్ధి చేసేందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, జిల్లా కలెక్టర్ కోయ హర్షకు కార్పొరేటర్ నగునూరి సుమలత కృతజ్ఞతలు తెలిపారు. 25వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్, కెసిఆర్ కాలనీ, కవిత టాకీస్ పక్కన ప్రధాన రోడ్లను అభివృద్ధి జరిపేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధికి సహకరించారని అదేవిధంగా జిల్లా కలెక్టర్ కోయ హర్ష, మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కాలనీలోని రోడ్ల వివిధ అభివృద్ధి పనులకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు

# సీపీఎం రామగుండం శాఖా కార్యదర్శిగా తుంగపిండి మల్లేష్ ఎన్నిక



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** రామగుండం శాఖ మూడవ మహాసభ ఆదివారం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. అంతకుముందు సీపీఎం జెండాను తుంగపిండి మల్లేష్ ఎగురవేశారు. అనంతరం ఇటీవల మరణించిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యబుద్ధదేవ్ భట్టాచారి కి నివాళులు అర్పించడం జరిగింది .మహాసభలు ముఖ్య అతితులుగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎన్ శంకర్, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం రామాచారి మాట్లాడుతూ, రామగుం అంబేద్కర్ చౌరస్తా ఏరియాలో టాయిలెట్స్ లేని మూలంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,అలాగే జీరో పాయింట్ నుండి మల్యాల పల్లివరకు వీధి లైట్లు లేని కారణంగా రాత్రి పూట ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. అన్నారు టాయిలెట్స్ గురించి అనేక మార్లు మున్సిపల్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందించామని అన్నారు టాయిలెట్స్,వెంటనే నిర్మించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మహాసభ సందర్భంగా డిమాండ్ చేశారు.తరవాత నూతన్ కార్యదర్శి గా తుంగ పిండి మల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ సభలో ఏం రామాచారి, ఎన్ శంకర్, తుంగపిండి మల్లేష్,, గౌరక్క గారి శ్రీనివాస్, వై సత్యనారాయణ, మామిడి సతీష్, డి కృష్ణ, కీర్తి వెంకటేష్, గట్టు భీమయ్య పాల్గొన్నారు .

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం మూలంగా మృతి చెందిన యువకుడు

**- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి...**







**మహబూబాబాద్/గార్ల/సెప్టెంబర్ 22/అక్షరం న్యూస్:** వరి పోలంలో మందు పిచికారీ చేస్తూ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి పూమ్యాతండా గ్రామానికి చెందిన గుగులోత్ నితిన్ (20)అనే యువకుడు మృతి చెందారు. శనివారం రాత్రి సమయంలో కురిసిన భారీ వర్షానికి వరి పొలంలో తెగిపోయిన కరెంటు తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ తగిలి వరి పోలంలో అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో ఆదివారం ఉదయం జరిగింది. వరి పొలంలో మందు పిచికారీ చేయుటకు గార్ల మండల కేంద్రానికి చెందిన ఓ రైతు కూలిపనికి గాను పిలువగా, నిరుపేద, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి చెందిన నితిన్ అనే యువకుడు పనికి వెళ్లి ఉదయం వరిపోలంలో మందు పిచికారీ చేస్తుండగా అప్పటికే విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్ తీగ తెగిపోయిన విషయాన్నీ గ్రహించని ఆ యువకుడు విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందారు. విద్యుత్ ప్రమాదాలు రాకుండా విద్యుత్ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో నితిన్ విద్యుత్ షాక్ తగిలి ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబికులు ఆరోపిస్తున్నారు. నితిన్ ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మృతి చెందడంతో పూమ్యాతండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. తమ కుమారుడి మృతికి కారణమైన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకుని, ప్రభుత్వం తమ కుటుంబానికి ఆదుకోవాలని నితిన్ కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకే చిత్రలేఖన పోటీలు



**- ఎన్టిపిసి సీనియర్ మేనేజర్ పాండే**

**- సచ్ దేవా హైస్కూల్లో పెద్ద ఎత్తున చిత్రలేఖన పోటీ**




**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు చిత్రలేఖన పోటీలు ఎంతో దోహదపడుతున్నాయని రామగుండం ఎన్టిపిసి హెచ్ఆర్ సీనియర్ మేనేజర్ ఏకే పాండే అన్నారు. ఆదివారం ఎన్ టి పి సి లో గల సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలోని బాల బాలికల కోసం ఏర్పాటుచేసిన చిత్రలేఖన పోటీ వారిలో ఎంతో ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. సచ్ దేవా స్కూల్ అఫ్ ఎక్సలెన్సీ గత కొద్ది సంవత్సరాల నుండి ప్రతి ఏటా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా బాల్యం నుండి వారికి చిత్రలేఖన పట్ల ఆసక్తి కలిగే విధంగా వాళ్ళు రకాల చిత్రపటాలను గీపిస్తూ వారిని ప్రోత్సహిస్తే చిన్నారుల్లో మంచి సృజనాత్మకతగా చిత్రలేఖనంలో రాణిస్తారని అన్నారు, చిత్రలేఖన పోటీలలో పారిశ్రామిక ప్రాంతం చెందిన1120 విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు ఈ సందర్భంగా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సచ్ దేవా స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ ప్రిన్సిపాల్ జ్ఞాన చందు హెచ్ఎం అరుణ్ జ్యోతి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# ఇందిరమ్మ కాలనీలో ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు**



**జ్యోతి నగర్ సెప్టెంబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి 2వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఆదివారం సిపిఎం పార్టీ శాఖ 4వ మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జెండాను ఎం, కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.సీతారాం ఏచూరి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ భగత్ నగర్ నుండి పీకే రామయ్య క్యాంపుకు వెళ్లే రోడ్డు, సబ్ స్టేషన్కు వెళ్లే రోడ్డు అద్వాన్నంగా మారిందన, దీన్ని వెంటనే మరమ్మత్తులు చేయించాలని, లేకుంటే కొత్త రోడ్డైనా వేయాలని అన్నారు, అదేవిధంగా ఇందిరమ్మ కాలనీలోనే అంతర్గత రోడ్లు అద్వాన్నంగా మారాయని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేకుండా మురుగు నీరు నిలిచి దుర్వాసనతో దోమలు విలయతాండం చేస్తున్నాయని,దేనితో ప్రతి ఇంటిలో విష జ్వరాలతో బాధపడుతున్నారని, శానిటేషన్ కూడా సరిగా నిర్వహించడం లేదనిఉన్నారు. మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇవ్వడానికి 5500/- రూపాయలు అడుగుతున్నారని, ఒకవైపు ఉతంగా నల్లా కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం చెప్తుంటే,ఈ రకంగా డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రజలు త్రాగునీటి కోసం ఎంపీటీసీ మేడిపల్లి సెంటర్ కు రావలసిన దుస్థితి నెలకొ%శీ%దని అన్నారు. కాలనీలో వీధి దీపాలు కూడా సరిగా లేవని వస్తున్న పండుగలను దృష్టిలో పెట్టుకొని వీధిదీపాలను మరమ్మత్తులు చేసి వెలుతురు ఉండే విధంగా చూడాలని అన్నారు, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు విద్యుత్తు,గ్యాస్ సబ్సిడీ అందడం లేదని కార్పొరేషన అధికారులను సంప్రదించి వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేదని,ఒక రకంగా ఇందిరమ్మ కాలనీలో ప్రజాసమస్యలు తిష్ట వేశాయని, పేరుకుపోయిన ఈ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని,లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని తెలిపారు.

ఈ మహాసభలో సిపిఎం పార్టీ 2వ డివిజన్ శాఖ కార్యదర్శిగా గిట్ల లక్ష్మారెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం, రామాచారి, నాయకులు టి, రవీందర్, ఎం, కృష్ణారెడ్డి,వి, శ్రీనివాస్ రెడ్డి, పి, సునీత, అగ్గు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609